

2

మట్టి గణపతులను వాడండి


# ప్రజాజ్యోతి ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

బుధవారం 27 ఆగస్టు 2025 పేజీలు : 10


## వర్ష నష్టం అంచనాలు సిద్ధం చేయండి

### కలెక్టర్ అభిలాష అభినవ్.



నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఆగష్టు 26 ,( ప్రజాజ్యోతి ).

జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల పంటలు, రహదారులు, భవనాలకు అధిక నష్టం వాటిల్లిందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. మంగళవారం రాత్రి కలెక్టరేట్ సమావేశ మందిరంలో శాఖల వారీగా అధికారులతో నిర్వహిం చిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. వ్యవసాయం, విద్య, విద్యుత్, ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్, నీటిపారుదల శాఖలకు సంబం ధించిన వరద నష్టం, సర్వే తదితర అంశాల పై పవర్ పాయింట్ ప్రజెం టేషన్ ద్వారా చర్చించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో కురిసిన భారీ వర్షాల వల్ల జరిగిన నష్టంపై ప్రతి శాఖ క్షేత్ర స్థాయిలో సమగ్ర సర్వే నిర్వహించి అంచనాలను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ నెల 29 లోపు సర్వే పూర్తి చేసి నివేదికను అందజేయాలని, అలాగే సంబంధిత శాఖల హెచ్వోడీలకు కూడా నివేదికలు పంపాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, మత్స్య శాఖ అధికారి రాజ నర్సయ్య, విద్యుత్, ఆర్ అండ్ బి, పంచాయతీ, నీటిపారుదల ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినీల సంఖ్యను మరింత పెంచాలి

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా సిరికొండ కేజీబీవీ ఆకస్మిక తనిఖీ



సిరికొండ, ఆగష్టు 26, (ప్రజా జ్యోతి)

కస్తూరిబా గాంధీ బాలికల వి ద్యాలయాల్లో విద్యార్థినిల సం ఖ్యను మరింత పెంచి వారికి నాణ్యమైన భోజనం మెనూ ప్రకారం అందించాలని ఆది లాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు.ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ కేజీబీవీ సిరికొండ పాఠశాలను ఆకస్మికంగా సంద ర్శించి తనిఖీ చేశారు. మధ్యా హ్న భోజన సమయంలో పిల్ల లతో...మిగతా 2లో

## అటవి భూమిని అక్రమించవద్దు



12

## పూలాజీ బాబా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలి



### జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

కొమురం భీం జిల్లా ప్రతినిధి ఆగస్టు 26 ప్రజా జ్యోతి

కొమురం భీం జిల్లాలో 30న పూలాజీ బాబా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలని కొమరం భీమ్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు కొమరం భీమ్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా, ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవ లక్ష్మి లతో కలిసి ఈ నెల 30వ తేదీన కొమరం భీమ్ జిల్లాలోని జైనూర్ మండలం పట్నాపూర్ లో గల పూలాజీ బాబా సంస్థాన్ లో ...మిగతా 2లో

## శిక్షణ ఐఎఫ్ ఎస్‌కు స్వాగతం పలికిన ఎస్పీ

ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 26, (ప్రజా జ్యోతి)

నూతనంగా జిల్లాకు విచ్చిన శి క్షణ ఐ ఎఫ్ ఎస్ చిన్న విశ్వనా థ బుసరెడ్డికి జిల్లా ఎస్పీ అఖి ల్ మహాజన్ ఐపిఎస్ స్వాగ తం పలికారు. మంగళ వారం జిల్లా కు వచ్చిన ఐఎఫ్ ఎస్ బుసరెడ్డి జిల్లా ఎస్పీ అఖిల్ మహా జన్ ను మర్యాద పూ ర్వకంగా కలసి పూల మొక్క అందించారు.



## టీఆర్ ని కలిసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్

ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 26, (ప్రజా జ్యోతి)



ఎర్రవల్లిలోని బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ నివాసంలో మంగళవారం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని బోథ్ శాసనసభ్యులు అనిల్ జాదవ్, బీఆర్ఎస్ పార్టీ ఖానా పూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్, లు మర్యాదపూర్వకంగా కలిసి వి నాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్థానిక సంస్థల ఎన్నికలపై, పార్టీ స్థి తిగతులపై చర్చించారు.

# పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులను వాడండి

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా

## ఆదిలాబాద్ లో మట్టి గణ ప తుల పంపిణీ

**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 26, (ప్రజా జ్యోతి)**





గణేష్ పూజలకు మట్టి గణప తులను పూజించి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పా టుపడాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా పిలుపుని చ్చారు.మంగళవారం జిల్లా కేంద్రం లోని టిటిడిసి లో గణప తి ఉత్సవాల నేపథ్యంలో ప ర్యావరణ హితం కోసం బంక మట్టి గణపతి విగ్రహాల పంపి ణీ కార్యక్రమం ఘనంగా నిర్వ హించారు.ఈ కార్యక్రమం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో, కేంద్రం, కాలుష్య నియంత్రణ బోర్డు సమన్వయంతో నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లా డుతూ 2000 స్వయం సహా యక గ్రూపులకు,1000,మెప్మా ఆర్ పి లకూ బంకమట్టి విగ్రహా లు పంపిణీ చేశారు. పర్యావ రణాన్ని రక్షించేందుకు, నదుల లో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్ర హాల నిమజ్జనం వల్ల కలిగే హా నిని నివారించేందుకు దోహద పడుతుందని ఆన్నారు. పర్యా వరణ పరిరక్షణకు భాగస్వా ములవుతున్న ప్రతి ఒక్కరికి నిర్వాహకులుకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో డి ఆర్ డిఏ పిడి రవీందర్, మెప్మా పిడి, డిపివొలు, ఏపివోలు, ఏ పిఎం, లతో పాటు వెనుక బడి న తరగతుల సంక్షేమ శాఖ అ ధికారి రాజలింగు, సంక్షేమ శా ఖ సిబ్బంది, కాలుష్య నియం త్రణా బోర్డు సమన్వయ కర్తలు పాల్గొని విజయవంతం చేశా రు.

# పూలాజీ బాబా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి)

జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అధికారులు, నిర్వహణ కమిటీ సభ్యులతో సమన్వయ సమావేశం నిర్వహించారు సందర్భంగా కొమురం భీం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 30వ తేదీన పాట్నాపూర్ లో నిర్వహించనున్న పూలాజీ బాబా జయంతి వేడుకలను అధికారులు, నిర్వహణ కమిటీ సభ్యులు కలసి సమిష్టిగా కృషి చేసి విజయవంతం చేయాలని తెలిపారు వేడుకలకు వచ్చే భక్తులకు, ప్రముఖులకు, వాహనాల పార్కింగ్ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని, వాహనాలు ఒకే వరుసలో వెళ్లే విధంగా పోలీస్ శాఖ అధికారులు రూట్ మ్యాప్ తయారు చేసుకోవాలని తెలిపారు. పార్కింగ్ స్థలంలో గుంతలు, రహదారులపై గుంతలు లేకుండా మొరం పోసి మరమ్మత్తు చేయాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వసతులు కల్పించాలని తెలిపారు.



నిరంతర విద్యుత్ సౌకర్యం, వీధి దీపాలు అమర్చాలని, జాతరలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, బ్లీచింగ్ పౌడర్, దోమల మందు పిచికారి చేయాలని, పారిశుధ్య నిర్వహణపై అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షించాలని తెలిపారు. భక్తులకు త్రాగునీటి సౌకర్యం, మంచినీటి ట్యాంకర్లు ఏర్పాటు చేయాలని, ఆసిఫాబాద్, ఉట్నూర్, ఆదిలాబాద్ డిపోల నుండి ఆర్.టి.సి. బస్సులు



నడిపేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. జాతరలో భక్తులు అనారోగ్యానికి గురికాకుండా తగు చర్యలు తీసుకోవడంతో పాటు అత్యవసర వైద్య సేవలు అందించేందుకు వైద్య సిబ్బందితో కూడిన వైద్య శిబిరాలు నిర్వహించి భక్తులకు అందుబాటులో ఉండాలని తెలిపారు. భోజన వసతి వద్ద ఎలాంటి గందరగోళ పరిస్థితులు ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని, ప్రముఖుల కొరకు భారీ కేట్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. జయంతి వేడుకలను అధికారులు, నిర్వహణ కమిటీ సభ్యులు సమన్వయంతో వ్యవహరించి విజయవంతం చేయాలని తెలిపారు కార్యక్రమంలో పులాజి బాబా తనయుడుఇంగళ్ళే కేశవ్ రావు జైనూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మెత విశ్వనాథ్, సంస్థాన్ అధ్యక్షులు ఇంగ్లే కేశవరావు, విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శేషరావు, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం, మిషన్ భగీరథ ఈ ఈ సిద్ధిక్, ఆసిఫాబాద్ సి ఐ వరప్రసాద్, సంబంధిత అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు



# విద్యార్థినీల సంఖ్యను మరింత పెంచాలి







(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడి మెనూ ప్రకారం భోజనం ఉంటుందా లేదా అని తెలుసుకున్నారు. మెనూ ప్రకా రం భోజనం పిల్లలు చేస్తున్న ట్టు కలెక్టర్ గమనించి సంతృప్తి వ్యక్తం చేశారు.పాఠశాలలో పి ల్లల హాజరు శాతం ఎక్కువగా ఉండే విధంగా చూడ వలసిం దిగా అదేశించారు. ఇంటర్ ప్ర వేశాలులో పిల్లల సంఖ్యను పెంచాలని అదేశించారు. యూ నిఫామ్, ల్యాబ్ మెటీరియల్స్, ఐఎఫ్ పి గురించి అడిగి తెలు సు కున్నారు. విద్యార్థి నీల, సి బ్బంది ప్రతి రోజూ ఎఫ్ ఆర్ ఎ స్ హాజరు శాతం ను చెక్ చేశా రు. అనంతరం పిల్లలతో మా ట్లాడుతూ ఇంటర్ పిల్లలకు కెరీర్ గైడెన్స్ దిశగా కొన్ని సల హాలను ఇచ్చారు. పాఠశాల లోని సిక్ రూమ్, డార్మేటరీ, టాబ్లెట్స్ గురించి ఏఎన్ఎం ద్వారా సమాచారాన్ని తెలు సు కున్నారు.సిరికొండ కేజీబీవీలో ని సమస్యలు నీరు, కోతుల బె డద, అడవి పందులు, పాము ల ద్వారా పడే ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. పాఠ శాల తరపున రోడ్డు సమస్య ను కలెక్టర్ దృష్టికి తీసుకెల్లారు. దీనికి కలెక్టర్ సానుకూలంగా స్పందించి ఒక్కొక్కటిగా అన్ని పూర్తి చేస్తామని హామీ ఇచ్చా రు.



# సాదా బై నామాలకు తొలగిన కోర్టు చిక్కులు ఆశావాహుల్లో ఆనందం

**ఖానాపూర్ ఆగస్టు 26 (ప్రజా జ్యోతి )**

గత ప్రభుత్వంలో ధరణి ద్వారా స్వీకరించిన సాదా బైనమాల కోర్టు చిక్కులు తొలగిపోవడంతో నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గంలోని ఆశావాహుల్లో ఆనందం నెలకొంది గత ఆరు సంవత్సరాల క్రితం సాదా బైనమాల ద్వారా కొనుగోలు అమ్మకాలు చేసిన భూములను రెగ్యులర్ చేసేందుకు స్వీకరించారు అయితే న్యాయాచిక్కుల వల్ల గత ఆరేళ్లుగా ఆగిపోయింది దీంతో మీ సేవలో దరఖాస్తు చేసుకున్న భూ క్రయవిక్రయ దరఖాస్తుదారులు నిరాశ నిస్పహాల్లో ఉండిపోగా తాజాగా మంగళవారం హైకోర్టు వెల్లడించిన దాంతోభూముల క్లియరెన్స్ అవుతుందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు ఈ మేరకు నియోజకవర్గంలోని ముఖ్యంగా ఖానాపూర్ కడెం దాస్తురా బాద్ పెంబి మండలలో పెండింగ్లో ఉన్న దరఖాస్తుదారులతోపాటు జన్నారం మండలంలోని అధిక సంఖ్యలో గల దరఖాస్తులు భూ పరిష్కారానికి గ్రీన్ సిగ్నల్ రావడంతో ఇక మండల తాసిల్దార్లను ఆశ్రయించనున్నారు ధరణిలో కానీ పరిష్కారం కొత్త ప్రజా ప్రభుత్వం ధరణి రద్దుచేసి ఆ స్థానంలో భూభారతి ఏర్పాటు చేయగా ఇప్పటికే పలు భూ సమస్యల పట్ల దరఖాస్తులు స్వీకరించిన ఆయా తాసిల్దార్లు పెండింగ్ లో ఉన్న సాదా పై నామాలు సైతం లైన్ లోకి రావడంతో రెవెన్యూ సిబ్బంది అప్రమత్తంగా పరిష్కారానికి సిద్ధంగా దరఖాస్తుదారులు తమ పెండింగ్లో ఉన్న క్రయవిక్రయ భూములను క్లియర్ చేసుకునేందుకు దరఖాస్తు చేసుకొని దాచుకున్న పత్రాలను దుల్పి తాసిల్దార్ కార్యాలయం ముందు బార్లు తీరే అవకాశం లేకపోలేదు ఏది ఏమైనా ప్రభుత్వం తాజా సాదా బై నామాలకు కోర్టు ద్వారా గ్రీన్ సిగ్నల్ లు రావడం పట్ల ప్రజల్లో హర్షం వ్యక్తం అవుతుంది దీని కనుక్కునంగా మండల స్థాయి తహశీల్దార్ లు కూడా ఇంత వరకు ఎదురుచూసిన దరఖాస్తుదారులను నిరుత్సాహపరచకుండా క్రమ పద్ధతుల వారిగా పరిష్కరించాలని కోరుతున్నారు.




# జిల్లాలో 334 మెట్రిక్ టన్నుల యూరియా

## రైతులు అవసరం ఉన్నంత వ రకే కొనుగోలు చేయాలి

### జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధ ర్ స్వామి

**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 26, (ప్రజా జ్యోతి)**

ఆదిలాబాద్ జిల్లాలో రైతులకు ప్రస్తుతం 334 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని రైతులు అవసరం ని మిత్తం మాత్రమే యూరియా ను ఉపయోగించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీధ ర్ స్వామి సూచించారు. ఆది లాబాద్ జిల్లాలో ఆగష్టు 25 వరకు 29531.17 మెట్రిక్ ట న్నుల యూరియా సరఫరా చే యడం జరిగిందని, ప్రస్తుతం మన జిల్లాలో 1131 మెట్రిక్ టన్నుల యూరియా, మార్క్ ఫెడ్, సొసైటీలు, ప్రైవేట్ డీలర్ల వద్ద అందుబాటులో ఉందని పేర్కొన్నారు. రైతులు యూరి యా అందుబాటు గురించి ఎ లాంటి ఆందోళన చెందవలసి న అవసరం లేదని, యూరి యాని ఎవరైనా గాని పక్క రా ష్ట్రాలకు గాని వ్యవసాయానికి కాకుండా ఇతర అవసరాలకు వినియోగించినట్లైతే వారిపై చ ట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. కనుక తమ యొక్క పట్టా పాస్ బుక్ అను గుణంగా మాత్రమే యూరియా ని కొనుగోలు చేయాలని, యూ రి యాని ఒకేసారి కాకుండా, ధ ఫ దఫాలుగా వాడాల్సి ఉం టుంది కనుక, ఈ దఫా కు అవ సరమైన యూరియా మాత్రమే కొనుగోలు చేయవలసిందిగా కోరారు. తర్వాత దఫా లకు అ వసరమైన యూరియాను రైతు లకు అందుబాటులో ఉంచడం జరుగుతుందని, మన జిల్లాలో ఎలాంటి యూరియా కొరత లేదని, కనుక రైతులు తమ స మీపంలో గల ప్రాథమిక సహ కార సంఘానికి గాని, తమ మండలంలోని ప్రైవేట్ ఎరువు ల దుకాణం వద్ద గాని యూరి యాని తీసుకొని అవసరం మే రకే వాడాలని కోరారు.జిల్లాలో ఈ నెల 25 నాటికి యూరియా ముంగింపు నిల్వలు 42, ప్రైవే ట్ దుకాణాలలో 201 మెట్రిక్ టన్నులు ఉండగా 10 సహకా ర సంఘాలలో 133 మెట్రిక్ ట న్నులు మొత్తంగా 334 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉం దని చెప్పారు. ఎరువుల దుకా ణం వారిగా యూరియా స్టాక్ వివరాలు దుకాణాల అవసరం మేరకు మాత్రమే యూరియా కొనుగో లు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# పంచాయతీ ఎన్నికలకు కసర త్తు షురూ

**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 26, (ప్రజా జ్యోతి)**

గత సంవత్సరం నుండి ఇప్పు డా... అప్పుడా అని ఎదురు చూస్తున్న నాయకులకు ఊరట కలిగించే విధంగా ఎన్నికల క మీషన్ ప్రకటన జారీ చేసింది. పంచాయతీ ఎన్నికల కసరత్తు ను ప్రారంభించింది. పంచాయ తీ ఎన్నికల నిర్వహణకు సిద్ధ మవుతోంది. ముందుగా ఓటరు జాబితా ప్రక్రియను పూర్తిచేసే దిశలో నిమగ్నమై ఉంది. పం చా యతీ ఎన్నికల కోసం గత కొంతకాలం నుంచి గ్రామాలలో వివిధ పార్టీల నాయకులు, ఆ షావాహులు ఎదురుచూస్తూనే ఉన్నారు. ఇక ఎన్నికల కమిష న్ పంచాయతీ ఎన్నికలను త్వ రలోనే నిర్వహించేందుకు ప్రక్రి యను ప్రారంభించినట్లు తెలు స్తోంది. ఈ మేరకు తాజాగా ప్ర భుత్వ జిల్లాల ఎన్నికల అధికా రులకు ఆదేశాలు జారీ చేసిం ది. వచ్చి 2వ తారీకు నాటికి అ న్ని గ్రామ పంచాయితీల్లో ఫో టో ఓటర్ల జాబితా ను రూపొం దించాలని, జిల్లా పంచాయతీ అధికారులను ఆదేశించింది.ఈ నెల 28న డ్రాఫ్ట్ రోల్స్ పబ్లికేష న్, 29న జిల్లా స్థాయిలో వివిధ పార్టీల నాయకుల సమావేశం, 30న మండల స్థాయిలో రాజ కీయ నేతల సమావేశాలు ఏ ర్పాటు చేయాలని, ఓటరు జా బితాపై అభిప్రాయాలు సూచ నలు తీసుకోవాలని రాష్ట్ర ఎ న్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. ఎప్పటికప్పుడు ఓట రు జాబితాను ప్రదర్శిస్తూ అభి ప్రాయాలు, ఫిర్యాదులు స్వీక రించి సవరణ పూర్తి చేయాలని ఆదేశించింది. సెప్టెంబర్ 2 నా టికి ఈ ప్రక్రియ పూర్తి కావాలని ఎన్నికల కమిషన్ ఆదేశాలు లో పేర్కొంది. ఈ మేరకు జిల్లా ల ప్రభుత్వ యంత్రాంగం అప్ర మత్తమయింది. ఓటరు జాబి తా ప్రదర్శనకు, రాజకీయ పార్టీ ల సమావేశాలకు సిద్ధమవు తోంది. రిజర్వేషన్ ల ప్రక్రియను కూడా అధికార యంత్రాంగం పూర్తి చేసి సిద్ధంగా ఉన్నట్లు తె లుస్తోంది. కోర్టు ఉత్తర్వులు ఇ చ్చినా, ఇవ్వకున్నా తాము మాత్రం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లు తప్పకుండా ఇ స్తామని కాంగ్రెస్ పార్టీ ఖచ్చిత మైన హామీతో సిద్ధం గా ఉంది. రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ ప్రభు త్వం ప్రకటించిన బిసి లకు 42 శాతం రిజర్వేషన్ ల అమలు పై, కోర్టు ఇచ్చే తీర్పు పై జిల్లా యంత్రాంగం ఎదురు చూస్తోం ది. దీంతో పాటుగా కాంగ్రెస్ పా ర్టీ నేతలు గతంలో ఎన్నికల కమీషన్ తీసుకువచ్చిన ఇద్దరు పిల్లలు జీవోను కూడా రద్దు చే సే అవకాశం ఉన్నట్లు భావిస్తు న్న తరుణంలో ఆ నిబంధనల పై కూడా అధికార యంత్రాంగం ఎదురు చూస్తూ ఉంది. ఇద్దరు పిల్లల నిబంధనను ఎత్తివేసిన ట్లయితే గ్రామీణ ప్రాంతాలలో ఆశావాహుల సంఖ్య మరింత రెట్టింపు అయ్యా అవకాశం ఉంది.




# మహిళలకు స్వయం ఉపాధి శిక్షణలు అందించాలి

## కలెక్టర్ అభిలాష అభినవ్.




**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఆగస్టు26 ,( ప్రజాజ్యోతి ).**

మహిళలు విభిన్న రంగాల్లో స్వయం ఉపాధి పొందేలా శిక్షణలు అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సారంగాపూర్ మండలం చించోలి సమీపంలోని మహిళా ప్రాంగణంలో జరుగుతున్న శిక్షణా కార్యక్రమాలపై సంబంధిత శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇప్పటివరకు ప్రాంగణంలో సర్పంచ్‌లు, పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులు, మహిళా సంఘాలు, కిశోర బాలికలు తదితరులకు అనేక శిక్షణా కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించబడ్డాయని, అలాగే పీఎం విశ్వకర్మ పథకం కింద బ్యూటీషియన్, కంప్యూటర్, కుట్టు రంగాల్లో శిక్షణలు పూర్తయ్యాయని మహిళా ప్రాంగణ%శీ% జిల్లా మేనేజర్ విజయలక్ష్మి వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో స్వయం ఉపాధి కల్పించేలా మహిళలకు కుట్టుమిషన్, అల్లికలు, టైలరింగ్, బ్యూటీ పార్లర్, పేపర్ బ్యాగ్ తయారీ, ఎంబ్రాయిడరీ, పెయింటింగ్ వంటి రంగాల్లో శిక్షణలు ఇవ్వాలని ఆదేశించారు. మండలాల వారీగా ఆసక్తి గల మహిళలను గుర్తించేందుకు ప్రత్యేక సర్వే చేపట్టాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖలు సమన్వయంతో పనిచేసి, అధిక సంఖ్యలో మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, వివిధ శాఖల అధికారులు విజయలక్ష్మి, మోహన్ సింగ్, నరసింహారెడ్డి, శంకర్, సిడిపిఓ సరిత, మహిళా ప్రాంగణ%శీ% అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ లో ప్రవేశాల సంఖ్యను మరింత పెంచాలి ..అసిస్టెంట్ కలెక్టర్ సలోని

**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 26, (ప్రజా జ్యోతి)**

ఇంటర్మీడియట్ కళాశాలలో ప్రవేశాల సంఖ్యలు మరింత పెంచాలని జిల్లా అసిస్టెంట్ కలె క్టర్ సలోని ఆదేశించారు. మం గళవారం ఆదిలాబాద్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయంలో నిర్వహించిన జూనియర్ కళాశాల లో ప్రిన్సి పాల్స్ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ సందర్శించారు. ఈ స మావేశానికి బోర్డ్ ఆఫ్ ఇంటర్మీ డియట్ ఎడ్యుకేషన్ ప్రత్యేక అ ధికారి వెంకటేశ్వర రావు కూడా హాజరయ్యారు. ఈ సందర్భం గా అసిస్టెంట్ కలెక్టర్ సలోని జిల్లా ప్రభుత్వ జూనియర్ క ళాశాలల పరిస్థితుల గురించి, అలాగే ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థ గురించి అడిగి తెలు సు కున్నారు. విద్యార్థుల ప్రవే శాలు పెంచుటకు చర్యలు తీ సుకోవాలని సూచించారు. వి ద్యా ప్రమాణాలు, అకడామిక్ విషయాలపై కొన్ని సూచనలు అందించారు. ప్రత్యేక అధికారి ప్రభుత్వ జూనియర్ కళాశాల తాంసి, తలమడుగు లను సందర్శించారు.



# కాంగ్రెస్ పాలనను ఓర్వలేకనే బిజెపి తప్పుడు ఆరోపణలు

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షు డు షేఖ్ ఇమామ్

సిరికొండ, ఆగష్టు 26, (ప్రజా జ్యోతి)



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా పాలనా ప్రభుత్వం పథకాలు చూసి ఓర్వలేక బీజేపీ దొంగ నాటకాలు ఆడుతున్నదని, కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం యూరియా రాష్ట్ర వాటా ఇవ్వ కుండా యుద్ధం కారణాలు చూ పిస్తూ తెలంగాణలో పంటలను ఎండిపోయే లా చేస్తున్నదని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరో పించారు. మంగళవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షులు షేకీమామ్ మాట్లాడుతూ గతం లో బీజేపీ నాయకులు దేశంలో ఉన్న నల్ల ధనం (డబ్బులు) తీ సుక వచ్చి పేద ప్రజల ఖాతా లో జమ చేస్తా మన్నారు కానీ దానిని పూర్తిగా మరిచి పోయా రని, ఎక్కడ పోయింది ఆ నల్ల డబ్బు అని, ఆ డబ్బు ధన వం తుల ఖాతాలో కి పోయిందా అని ప్రశ్నించారు. గత వేసవి కాలంలో చేసిన ఉపాధి పథకం డబ్బులు ఇప్పటివరకు కూలీల ఖాతాలో వెయలేదనిఅన్నారు. తమ కాంగ్రెస్ పార్టీ బీసీ లకు ఇ స్తామన్నా 42% రిజర్వేషన్ ల ను కేంద్రం లోని బీజేపీ అడ్డుకు నేందుకు కుట్రలు చేస్తూ ఎన్నిక ల నిలుపుదల కు కుట్రలు చే స్తుందని అన్నారు. 6 గ్యారింటి ల అమలు కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తుందని, అందు లో బాగంగా నే ఉచిత విద్యు త్ 0 (సున్నా బిళ్లు), మీరు తిం టున్న ఉచిత సన్న బియ్యం కనబడుతా లేదా ..?మీ ఇంట్లో ఇద్దరు అన్నా, తమ్ముడు ఉంటే కొత్త రేషన్ కార్డు రాలేదా...? రూ 500 కే గ్యాస్ రావడం లేదా... మీ ఖాతాలో చుడండి అంటూ సవాల్ విసిరారు. బీ జేపీ నాయకుల ఇళ్లలో రూ 2 లక్షల రుణ మాఫీ కాలేదా.... బీజేపీ నాయకులైన రైతులకు రైతు భరోసా ఆర్థిక సహాయం రావడం లేదా చూసు కోండి మీ ఖాతాలలో ... అంటూ సూచిం చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమ లు చేస్తున్న ఆరు గ్యారంటీల గురించి అడిగే ప్రసక్తే లేదని ఖచ్చితంగా అమలు చేసి తీ రుతుందని పేర్కొన్నారు. రా నున్న స్థానిక ఎన్నికల్లో ప్రజలు ఇచ్చేది బిజెపి కి గుండు సు న్నా మాత్రమే నని, ప్రజా పాల నా ప్రభుత్వం మరిన్ని పథకా ల అభివృద్ధితో పోటీ పడుతుం దని, రాష్ట్రంలో భారస –బీజేపీ రెండు దొంగలు లాగా వ్యవహా రిస్తున్నారని, ఖాభద్దార్ అని హెచ్చరించారు. ఈ సమావేశం లో మండల కాంగ్రెస్ పార్టీఅధ్య క్షులు షేక్ ఇమామ్ తో పాటు మాజి జడ్పీటీసీ కుంరం చంద్ర కళ రఘురామ్, కాంగ్రెస్ వర్కిం గ్ ప్రెసిడెంట్, మాజి సర్పంచ్ పెందూర్ అనిల్, మాధవ్ పటే ల్, కంచం లక్ష్మన్, మైనారిటీ చైర్మన్ ఎండీ రంజాన్, రషీద్, భారీక్ రావు, రాదేశ్యాం, కిషన్, జింక మల్లేష్, చోట జైనూల్, శపి తదితరులు పాల్గొన్నారు.

# పంట కోతకు గురైన భూముల ను పరిశీలించిన జిల్లా కలెక్టర్



సిరికొండ, ఆగష్టు 26, (ప్రజా జ్యోతి)

సిరికొండ మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల కోత కు గురైన పంటలను, రోడ్లను జిల్లా కలెక్టర్ రాజర్షి షా మంగ ళవారం పరిశీలించారు. సిరి కొండ మండలంలో ఇటీ వల కురిసిన అకాల వర్షాలకు, వర దలకు కొట్టుక పోయిన(చిక్ మాన్) వాగు పరిసరాల కోతకు గురైన పంటలను చూసి నష్టం ఎన్ని ఎకరాలు అయ్యింది ఏ ఏ పంటలు కొట్టుకు పోయాయి, రైతు భూములను గుర్తించి స ర్వే పూర్తి చెయ్యాలని ఆదేశిం చారు.స్వయంగా ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్శి షా రైతుల తో ముఖాముఖి గా అక్కడి రై తులు అశోక్, స్వామి, ఇబ్రాల్ లను అడిగి తెలుసుకున్నారు. అనంతరంసిరికొండ లో పిఏ సిఎస్ సబ్ సెంటర్ గోడౌన్ ను పరిశీలించి అక్కడ యూరియా కొరత ఉందని తెలిసి త్వరలో యూరియా అందుబాటులోకి తేవాలని ఏడిఏ, ఏఓ వ్యవ సాయ అధికారులను ఆదే శించారు కలెక్టర్ సార్ వెంట మండల తహసీల్దార్,ఎంపీడీఓ అధికారులు రైతులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల అధ్యక్షులు షేక్ ఇమా మ్, మాజి జడ్పీటీసీ కుంరం చంద్రకళ రఘురామ్, కంచం లక్ష్మన్, మాజి సర్పంచ్ అనిల్, ఏఎంసీ డైరెక్టర్ లు చౌహాన్ ప్ర కాష్, దుర్వ ఆనంద్ రావు, బొ డ్డు దత్తు, రషీద్, భారీక్ రావు మండల ప్రజలు పాల్గొన్నారు.

# వర్షాలకు దెబ్బతిన్న పనుల పు నరుద్ధరణ కు చర్యలు తీసుకో వాలి

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా

## వర్షాలకు దెబ్బతిన్న అభివృద్ధి పనులపై సమీక్ష

ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 26, (ప్రజా జ్యోతి)








ఇటీవల కురిసిన వర్షాల కార ణంగా దెబ్బతిన్న అభివృద్ధి పనుల పునరుద్ధరణకు చర్య లు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు.వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలు, వంతెనలు, తదితర అంశాల పై జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అ దనపు కలెక్టర్ శ్యామలాదేవి, సబ్ కలెక్టర్ యువరాజ్, ట్రైనీ కలెక్టర్ సలోని చాబ్రలతో కలిసి మంగళవారం కలెక్టరేట్ సమా వేశ మందిరం లోసంబంధిత అ ధికారులతో ఆర్ డివో, జెడ్పీ సీ ఈఓ, డిపివో, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, ఈఈ పిఆర్ ట్రైబ ల్, ఇంజనీరింగ్ అధికారులు, ప్రత్యేక అధికారులు, తహసీల్దా ర్లు, ఎంపిడిఓ లతో క్షేత్రస్థాయి లో సమీక్ష నిర్వహించారు. దె బ్బతిన్న రోడ్లను అంచనాలతో తాత్కాలికంగా, శాశ్వతంగా పునరుద్ధరించడం, ఇళ్ళు ముం పునకు శాశ్వత ఇంజనీరింగ్ పరిష్కారం, నీట మునిగిన ఇ ళ్లకు ఇందిరమ్మ ఇళ్లు కోసం ఇం టి స్థలం ప్రతిపాదన అంచనా లతో కూడిన నీటిపారుదల ప్రాజెక్టుల తాత్కాలిక , శాశ్వత మరమ్మతులు పై ఆయా మం డ లాల్లో నెలకొన్న వర్ష భీభ త్సం వల్ల డ్యామేజ్ అయిన వి వరాల ను అడిగి తెలుసుకు న్నారు.ఈ సందర్భంగా ఆయా శాఖలు రూపొందించిన %ఙ్రా% ని పరిశీలించారు. వర్షానికి డ్యామేజ్ అయినా నాళాలు, మినీ బ్రిడ్జ్ లను పర్మినెంట్ గా సరి చేసేందుకు ప్రణాళిక త యారుచేయాలని, చిన్న చిన్న డ్యామేజ్ లకు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టి పరిష్కారం చూపాలని అన్నారు. బజార్ హత్నూర్ మండలం దేహగామ లో ముంపు గృహాల వారికీ ఇందిరమ్మ ఇళ్లు వచ్చి ఉంటే వారికి, కొత్త దేహగాం లో 5 ఎ కరాలు, ప్రభుత్వ భూమి లో ఇదిరమ్మ ఇళ్లు మంజూరు చే యాలనీ, కొత్తగా కట్టిన బ్రిడ్జ్ ద గ్గర రోడ్ గుంతకు గురవుతే అ ది కాంట్రాక్టు బాధ్యత తీసుకొని ఆ గుంతను మళ్ళీ రిపీట్ కా కుండా శాశ్వత మరమ్మతులు చేయాలనీ ఆదేశించారు. ప్ర త్యామ్నాయ మార్గాలు కాకుం డా డ్యామేజ్ అయిన కల్వర్ట్ లు, బ్రిడ్జ్ లకు పర్మినెంట్ సొ ల్యూషన్ చూడాలని ఆన్నారు.

ఈ సందర్భంగా మండలాల్లో ఎక్కడెక్కడ డ్యామేజ్ అయిన వివరాలను తహసీల్దార్లు కలెక్ట ర్ కు వివరించారు. ఆగస్టు చి వరి వారంలో సమీక్ష నిర్వహిం చడం జరుగుతుందని, పూర్తి వివరాలతో హాజరు కావాలని తెలిపారు.

# మంచిర్యాల జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్ట్ విధులు బహిష్కరించి నిరసన తెలిపిన న్యాయవాదులు

మంచిర్యాల, 26, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):
మంచిర్యాల జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం న్యాయవాదులు కోర్ట్ విధులు బహిష్కరించి నిరసన తెలిపారు . కూకట్ పల్లి ,హైదరాబాద్ కోర్ట్ బార్ అసోసియేషన్ ఈసి మెంబెర్ , న్యాయవాది తస్నీర్ శ్రీకాంత్ పై సోమవారం అనగ ఈ నెల్ 25 న ఒక కేసు విషయం లో ప్రతివాదులు దాడి చేసి తీవ్రంగా గాయపర్చి అతని చెయ్యి విరగొట్టిన సంఘటనకు నిరసనగా తెలంగాణా ఫెడెరేషన్ అఫ్ బార్ అసోసియేషన్ ఇచ్చిన పిలుపు మేరకు తాము నేడు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కోర్ట్ విధులను బష్కరించి నిరసన చేపట్టాలని నిర్ణయించారని, ఇందులో భాగంగా ఈ రోజు మంచిర్యాల బార్ అసోసియేషన్ ఆద్వర్యంలో తాము కూడా కోర్ట్ విధులు బహిష్కరించి నిరసన తెలిపినట్లు న్యాయవాదులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు మరియు కార్యవర్గ సభ్యులు,జిల్లా బార్ అసోసియేషన్ సభ్యులు న్యాయవాదులు పాల్గొన్నారు.



# సింగరేణి ఉత్పత్తి,ఉత్పాదకత, రక్షణలలో మూలస్తంభాలు మైనింగ్ ఉద్యోగులు

## బి. జనక్ ప్రసాద్, సెక్రటరీ జనరల్, ఐఎన్టీయూసీ,

## ఐఎన్టీయూసీ లో చేరిన టిబిజికేఎస్ సెంట్రల్ కమిటీ నాయకుడు లోకాటి వెంకటేష్

**మంచిర్యాల, 26, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

సింగరేణి ఉత్పత్తి, ఉత్పాదకత, రక్షణలలో మూలస్తంభాలు మైనింగ్ ఉద్యోగులని ఐఎన్టీయూసీ యూనియన్ సెక్రటరీ జనరల్, వేజ్ బోర్డ్ శాశ్వత సభ్యులు, తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ బి.జనక్ ప్రసాద్ అన్నారు. టిబిజికేఎస్ సెంట్రల్ కమిటీ నాయకుడు లోకాటి వెంకటేష్ ఐఎన్టీయూసీ లో చేరారు , ఈయన శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్ కే 7 లో ఓవర్ మెన్ గా ఉద్యోగం



చేస్తున్నారు . ఐఎన్టీయూసీ కేంద్ర ఉపాధ్యక్షుదు, సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు అధ్యక్షతన శ్రీరాంపూర్ ఐఎన్టీయూసీ కార్యాలయంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో వెంకటేష్ యూనియన్ లో చేరారు. కండువా కప్పి యూనియన్ లోకి బి. జనక్ ప్రసాద్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా బి. జనక్ ప్రసాద్ మాట్లాడుతూ. యాజమాన్యం అధిక పనిభారంతో ఉద్యోగులను వేధిస్తున్న అంశాన్ని ఖండించారు. మైనింగ్ ఉద్యోగుల ప్రమోషన్ల విషయంలో తగిన న్యాయం జరగడం లేదని, గుర్తింపు సంఘం యాజమాన్యాల వైవిధ్య ధోరణులతో సీనియర్ మైనింగ్ ఉద్యోగులకు పదోన్నతులలో అన్యాయం జరుగుతోందన్నారు . త్వరలో యాజమాన్యంతో సమావేశమై మైనింగ్ ఉద్యోగులకు న్యాయమైన ప్రమోషన్ పాలసీ సాధించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా యూనియన్ లో చేరిన లోకాటి వెంకటేష్ మాట్లాడుతూ, బి. జనక్ ప్రసాద్ పై తనకు పూర్తి నమ్మకం ఉందని, కార్మికుల హక్కుల సాధన కోసం యాజమాన్యంతో, ప్రభుత్వ మంత్రులతో అనేకసార్లు వినతి పత్రాలు సమర్పిస్తూ, వివరణాత్మకంగా చర్చలు జరుపుతున్నారని, వారి కృషి ఫలితంగా త్వరలో తప్పకుండా కార్మికులకు న్యాయం జరుగుతుందని నమ్ముతున్నానని అన్నారు . ఈ కార్యక్రమంలో కేంద్ర నాయకులు గరిగస్వామి, తిరుపతి రాజు, జీవన్ జోయల్, బ్రాంచ్ నాయకులు చంద్రమోహన్, రౌత్ సత్యనారాయణ లు పాల్గొన్నారు .

# నూతన ఎస్సై మహేందర్ ను సన్మానించిన బీసీ విద్యార్థి సంఘం నాయకులు...

వాంకిడి,ఆగస్టు 26(ప్రజాజ్యోతి )

వాంకిడిలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు లోబడే లహు కుమార్ నూతనంగా వచ్చిన ఎస్ఐ దుర్గం మహేందర్ కి మంగళవారం శాలువాతో సన్మానం చేశారు. విద్యార్థుల సమస్యలపై ఎస్ఐతో చర్చించారు. విద్యార్థులకు ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందిస్తామని ఎస్సై హామీ ఇచ్చారు. విద్యార్థి సంఘం నాయకులు ఎస్ఐకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, ఉమేష్, నవీన్, అంజన్న, సుచిత్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



# నూతన స్వయం సహాయక సంఘాల ఏర్పాటుకు సహాయ సహకారాలు అందించాలి

## ఇంద్రవెల్లి ఏపిఎం మంజుల

**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 26, (ప్రజా జ్యోతి)**

జిల్లాలో నూతన స్వయం సహా యక సంఘాల ఏర్పాటుకు సహాయ సహకారాలు అందిం చాలని ఇంద్రవెల్లి ఏపిఎం మం జుల పిలుపు నిచ్చారు. సెర్ప్ సీఈవో, పిడి డిఆర్డిఓ ఆదేశాల మేరకు ఈనెల 30





లోపు ఇంద్ర వెల్లి మండలానికి ఉన్న లక్ష్యం మేరకు ప్రతి సిసి, వివోఏ లు క్షే త్రస్థాయిలోకి వెళ్లి గ్రామ సం ఘాల ఓబిల సహకారంతో వ యోవృద్ధుల, కిషోర్ బాలికల, వికలాంగుల సంఘాలలో చే రకుండా బయట ఉన్న మహి ళలను సంఘాలలో చేర్పించ డానికి సమిష్టిగా కృషి చేయా లని ఇంద్రవెల్లి మండల ఇంద్రా యి మండలం మహిళా సమా ఖ్య ఏపీఎం మంజుల అన్నా రు. సోమవారం ఇంద్రవెల్లి మం డల మహిళా సమాఖ్య అధ్య క్షురాలు దుర్వ చంద్రకళ అధ్య క్షతన ఎమ్మెస్ సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎపిఎమ్ మంజులా మాట్లాడు తూ సీసీ వారిగా క్లస్టర్ లో ల క్ష్యం మేరకు నాలుగు రకాల స్వయం సహాయక సంఘాల ను ఏర్పాటు చేసి బ్యాంక్ అ కౌంట్ తీయాలని సీసీలను కో రారు. వివో వారిగా సిఐఎఫ్ రిక్వైరీ వివరాలను అధ్యక్షు ల తో అడిగే తెలుసు కున్నారు. ప్రతి నెల షెడ్యూల్ మీటింగ్ 25 లోపల ఎమ్మెస్,ఎస్ వి ఈ పి వివోల సిఐఎఫ్ రికవరీ, డి మాండ్ కలెక్షన్ ప్రకారం మం డల సమాఖ్య కు రావాలని అ న్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని అ న్నారు. ఉట్నూర్ క్లస్టర్ ఎస్ వి ఈ పి ఏపీఎం మాధవ్ మా ట్లాడుతూ ప్రతినెల మండల్ సమాఖ్య కు రావలసిన ఎస్వీ విపి డీసీబీ ప్రతి నెల క్రమం త ప్పకుండా రికవరీ అయ్యేవిధంగా సీసీ, వివోల పై ఉందని అ న్నారు. గత కొద్ది నెలల నుంచి కొన్ని గ్రామ సంఘాల నుంచి అసలు ఎస్వీవిపి, సీఐఎఫ్ రిక వరీ రావడం లేదని, గ్రామ సం ఘాల అధ్యక్షులు తెలపడంతో శ్రీరామ్ క్లస్టర్ సీసీ ని అడుగగా సిఐఎఫ్ రీపేమెంట్ చేపిస్తామ ని అన్నారు. అనంతరం సెర్ప్ అమలు చేస్తున్న బ్యాంకు లిం కేజీ టార్గెట్ అచీవ్మెంట్, బ్యాంక్ లింకేజీ, మొండి బకాయిలు వ సూలు, స్త్రీనిది వసూలు, స్వ యం సహాయక సంఘాల పని తీరు, గ్రామ సంఘాల పనితీ రు, కష్టం హైరింగ్ సెంటర్, ఫా మ్, నాన్ ఫామ్ కార్యక్రమాలు, వెదురు ప్లాంటేషన్, ఇందిరమ్మ హౌసింగ్ లోన్, రుణాల జెండ ర్, సామాజిక అంశాల పైన చ ర్చించారు. ఫామ్ డిపిఎం శో భారాణి ఏపీఎం సీసీలతో స్టాప్ రివ్యూ మీటింగ్ నిర్వహించి వె దురు చెట్లు సీసీ క్లస్టర్ వారిగా ఎన్ని చెట్లు పంపిణీ చేశారు, ఇంకా మిగిలిన ఉన్న చెట్ల వి వరాలను తెలుసుకున్నారు. ప్రతి సిసి టార్గెట్ ప్రకారం వెదు రు చెట్లను తీసుకున్న లబ్ది దా రుల వివరాలను సెర్ప్ ప్రొఫా ర్మాలో కొట్టి సెర్ప్ ఆఫీసుకు పంప వలసి ఉంటుందని అ న్నారు. చెట్లు పంపిణీలో నిర్ల క్ష్యం చేయవద్దని కోరారు. ఈ సమావేశంలో ఫామ్ ఏపిఎం పద్మ ఉట్నూర్ క్లస్టర్ ఎస్ వి ఈ పి ఏపీఎం మాధవ్. ఎమ్మెస్ ఏపీఎం మంజుల సీసీలు మో తిరామ్ జ్యోతి రామ్. సావిత్ర రంజన వివోఏలు ఎమ్మెస్ అ కౌంటెంట్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్లాంట్ ప్రభావిత గ్రామాలలో వైద్య శిబిరాలను నిర్వహించాలని

## జిఎం ఎస్టిపిపి కే శ్రీనివాసులు

## సింగరేణి-ఎస్టిపిపి ఆధ్వర్యంలో ఎల్కంటి గ్రామములో ఉచిత వైద్య శిబిరం

**మంచిర్యాల, 26, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

సింగరేణి-ఎస్టిపిపి ఆధ్వర్యంలో ఎల్కంటి గ్రామములో మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు . తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఆదేశాల మేరకు అలాగే సింగరేణి సిఎండి ఎన్ బలరాం సూచన ల మేరకు సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ యాజమాన్యం ఆధ్వర్యంలో జైపూర్ మండలం లోని ఎల్కంటి గ్రామంలో గల గ్రామపంచాయతీ భవనంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిఎం ఎస్టిపిపి కే శ్రీనివాసులు పాల్గొన్నారు .ఈ సందర్భంగా జిఎం ఎస్టిపిపి కే శ్రీనివాసులు మాట్లాడుతూ, ప్లాంట్ ప్రభావిత గ్రామాలలో వైద్య శిబిరాలను నిర్వహించాలని ఉన్నతాధికారుల సూచన మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, దీని ద్వారా గ్రామ ప్రజల ఆరోగ్య స్థితి గతులు తెలుసుకొని, తద్వారా ముందస్తుగా వ్యాధి నివారణ చర్యలు చేపట్టవచ్చు న్నారు . గ్రామంలోని ప్రతి ఒక్కరు ఈ వైద్య శిబిరాన్ని ఉపయోగించుకోవాలని కోరారు .అంతేకాకుండా, ఈ నెల 28 న టేకుమట్ల , 29 న శెట్ పల్లి గ్రామ పంచాయతీలలో ఈ వైద్యపరీక్షలను నిర్వహించబడుతాయని, . కావున,ఆ ప్రాంత గ్రామస్తులు అందరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలన్నారు .ఎస్టిపిపి డిస్పెన్సరి వైద్యులు డా. రవీందర్ మాట్లాడుతూ, ఈ వైద్యశిబిరంలో గ్రామప్రజలు వైద్యపరీక్షలు చేయించు కున్నారని, వారికి తగు మందులు పంపిణి చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్య క్రమంలో డీజీఎం (పర్సనల్) డి కిరణ్ బాబు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ఠాకూర్ మోహన్ సింగ్ , ఎస్వోటు జి. ఎం. బండారి శంకర్, డా. రవీందర్ , ఎస్టిపిపి హాస్పిటల్ సిబ్బంది, సీనియర్ ఇన్స్ పెక్టర్ సత్యనారాయణ రెడ్డి , ఎల్కంటి పంచాయితీ సెక్రెటరీ శ్రీనివాస్ , ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# కాగితాల మీదే నిధులు... ఖర్చు ఏది...... ?

## గిరిజనులకు అన్యాయం చేస్తే ఊపేక్షించం

## రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 26, (ప్రజా జ్యోతి)**

గిరిజనుల ప్రత్యేక అభివృద్ధి ని ధులు కాగితాల మీద కోట్ల లో చూపెడుతూ ఖర్చు నామ మా త్రంగా చేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మ న్ బక్కివెంకటయ్య అన్నారు. నిధులు ఖర్చు చేయకపోతే త రతరాలుగా వెనుకబాటుకు గు రైన గిరిజనులకు సంక్షేమం, అ భివృద్ధి ఎలా సాధ్యమవుతుం దని ప్రశ్నించారు. మంగళవా రం హైదరాబాదు డిఎస్ భవ న్ లో గిరిజన అభివృద్ధి నిధు ల పై సమీక్ష సమావేశం నిర్వ హించారు. నొడల్ ఏజెన్సీ స మావేశాలు జరుగుతున్నాయా అని అరా తీశారు. మార్చి లో జరిగిందని అధికారులు సమా ధానం ఇవ్వగా ఎస్సీ, ఎస్టీ కమీ షన్ ను ఎందుకు పిలవడం లే దన్నారు. 2024-25 ఆర్థిక సం వత్సరంలో 15232 వేల కోట్ల ను కేటాయించగా కేవలం 104 00 వేల కోట్లను మాత్రమే ఖ ర్చు చేశారన్నారు. గిరిజన శా ఖ నిధులు మొత్తం ఖర్చు చే స్తుందని,అడిషనల్ డైరక్టరు స మాధానం ఇవ్వగా గిరిజన శా ఖకు కేటాయించిన 3025 వేల కోట్ల ను కేటాయించగా కేవలం 1728 కోట్ల ను ఖర్చు చేశారని చైర్మన్ ఎదురు ప్రశ్నించగా అధి కారుల నుండి సమాధానం రా క మౌనంగా ఉన్నారు. ఉద్యో గుల నియమాకలు, బదిలీలు, ప్రమోషన్ లో రూల్ ఆఫ్ రిజ ర్వేషన్ పాటించకుండా అన్యా యం చేస్తే ఉపెక్షించమన్నారు. ఇంజనిరింగ్ శాఖ, గురుకులా లు, హస్టళ్ళు, అటవి హక్కుల చట్టం, ట్రైకార్, జి.సి.సి. గిరిజ న కో అపరేటివ్ కార్పొరేషన్ తదితర అంశాల పై సుదీర్ఘంగా చర్చించారు. ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్ మాట్లాడు తూ ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ లను నిధులు ఇవ్వకుండా బల హీనంగా మార్చారని, ప్రభుత్వ విధానాల మార్పు కు ప్రయ త్నం చెస్తున్నామన్నారు. కమీ షన్ స భ్యురాలు కుస్రం నీలాదే వి మాట్లాడుతూ గిరిజనులకు సంక్షేమ పథకాలు అందుతు న్నాయా, గిరిజనులకు సోలార్ పంపు సెట్లు, వివిధ సంక్షేమ ప థకాలు సకాలంలో అందించా లని కోరారు. ఐటిడిఎ కోర్టుల లో భూ సమస్యల పై చాలా కే సులు పెండింగ్ ఉన్నాయని అ న్నారు. గిరిజన శాఖ ఇంజనీ రింగ్ శాఖలో ప్రమోషన్ ఇచ్చే విధంగా





ప్రభుత్వాన్ని కమిషన్ నివేదించాలని కోరగా వివరా లు అందజేస్తే సీఎం కు లెటర్ రాస్తానని కమిషన్ చైర్మన్ హ మి ఇచ్చారు. ఈ సమావేశంలో కమిషన్ సభ్యులు కుస్రం నీలా దేవి, రాంబాబు నాయక్, కొం కటి లక్ష్మినారాయణ, రేణికుం ట ప్రవీణ్, జిల్లా శంకర్,గిరిజిన సంక్షేమ శాఖ ఇంచార్జ ముఖ్య కార్యదర్శి అలగు వర్షిణి, కమి షనర్ సితాలక్ష్మి , సామా జిక కార్యకర్త పి.శంకర్, ఆదిలాబా ద్ అదివాసి నాయకులు లక్ష్మ ణ్ రావు ,గిరిజన సంక్షేమ శాఖ ఉన్నాతాధికారులు పాల్గొన్నా రు.



# గణపతి నవరాత్రి ఉత్సవాల కు పటిష్ఠ బందోబస్తు

## జిల్లా వ్యాప్తంగా 600 మంది సిబ్బందితో ప్రత్యేక కార్యచరణ

## ప్రధాన పట్టణాలలో క్లస్టర్లు, సెక్టర్లు వారిగా విభజించి బం దోబస్తు ఏర్పాటు

## మూడు షిఫ్టుల్లో నిరంతరం గస్తీ తో పర్యవేక్షిస్తూ విధులు

## ప్రతి క్లస్టర్ కు సీఐ స్థాయి అధి కారి నియామకం

## 400 సీసీ కెమెరాలతో నిఘా

## సాయంత్రం 5 - 12ఫుట్ పెట్రో లింగ్ ద్వారా పర్యవేక్షణ

## జిల్లావ్యాప్తంగా 1200 పైచిలు కు గణపతి విగ్రహాల ప్రతిష్టాప న

## ప్రతి గణపతి మండపానికి జియో ట్యాగ్

## గణపతి నవరాత్రి ఉత్సవాల కు పోలీసు వ్యవస్థ పూర్తి సం సిద్ధం

## గణపతి మండప కమిటీ సభ్యులు,పోలీసులు సూచించి న సూచనలు పాటించాలి

## ప్రజలందరూ కలిసికట్టుగా ఉం టూ ఉత్సవాలను విజయవం తం చేద్దాం

## అధికారులకు దిశా నిర్దేశం చేసి న జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 26, (ప్రజా జ్యోతి)**

ఆదిలాబాద్ జిల్లా లో నేటి నుండి 11 రోజులపాటు నిర్వ



హించనున్న గణపతి నవరాత్రి ఉత్సవాలకు జిల్లా పోలీస్ యంత్రాంగం పూర్తి సంసిద్ధంగా ఉందని, గణపతి నవరాత్రి ఉ త్సవాలకు పటిష్టమైన పోలీసు బందోబస్తును జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేయడం జరుగుతుం దని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజ న్ ఐపీఎస్ తెలిపారు. ముం దుగా జిల్లా ప్రజలకు గణపతి నవరాత్రి ఉత్సవాలకు, వినా యక చవితి సందర్భంగా ఎస్పీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజలందరూ కలిసిమెలిసి, ఎ లాంటి అవాంఛనీయ సంఘ టనలు చోటు చేసుకోకుండా రానున్న పండగలను ప్రశాంత మైన వాతావరణంలో నిర్వ హిం చుకోవాలని పిలుపు ని చ్చారు. మంగళ వారం పోలీ సు ముఖ్య కార్యాలయం లో సమావేశం ఏర్పాటు చేసి పోలీ సు అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎ స్ మాట్లాడుతూ ప్రజలందరూ, గణపతి మండప సభ్యులు, గ ణపతి ఉత్సవ కమిటీ సభ్య లు, పోలీసుల ద్వారా తెలియ జేసిన సూచనలను తప్పకుం డా పాటించాలని అన్నారు. జి ల్లా వ్యాప్తంగా 600 మంది పో లీసు సిబ్బందితో గణపతి నవ రాత్రి ఉత్సవాలకు బందోబస్తు నిర్వహించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ప్రధానమైన పట్ట ణాలలో క్లస్టర్లు, సెక్టార్లుగా వి భజించి బందోబస్తు పర్యవేక్షిం చినున్నట్లు తెలిపారు. ము ఖ్యంగా ఆదిలాబాద్ పట్టణం లో ఆదిలాబాద్ వన్ టౌన్,టూ టౌన్, మావల పోలీస్ స్టేషన్ పరిధిలో 11 సెక్టార్లుగా విభ జిం చి బందోబస్తును రూపొం దించినట్లు తెలిపారు. ఈ 11 సెక్టార్లలో ఉన్న ప్రాంతాలలోని గణపతి మండపాలను సిబ్బం ది రెండు గ్రూపులుగా మూడు షిఫ్టుల్లో గస్తీ నిర్వహిస్తూ పర్య వేక్షించడం జరుగు తుందన్నా రు. ప్రతి సెక్టార్



కి రిజర్వ్,ఎస్ఐ స్థాయి అధికారిని పర్యవేక్షిం చడానికి నియమించడం జరి గిందని తెలిపారు. మొత్తం ప్రాంతాన్ని నాలుగు క్లస్టర్లుగా విభజించి ఒక క్లస్టర్ కి ఇన్స్పె క్టర్ స్థాయి అధికారిని నియ మించి బందోబస్తును నిర్వహిం చడం జరుగుతుందని తెలిపా రు. ప్రతి గణపతి మండపాన్ని జియో ట్యాగ్ చేసి పర్యవేక్షించ డం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా 400 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా 24 గంటలు పర్యవేక్షిం చడం జరుగుతుందన్నారు. ఆ దిలాబాద్ జిల్లాలో ఉన్నటువం టి నిమర్జనం ప్రదేశాలలో ప్రత్యే క బందోబస్తు ఏర్పాటు చేసి మొదటి రోజు నుండే బందోబ స్తు చర్యలు చేపడుతున్నట్టు తెలిపారు. ముఖ్యంగా పలు సమస్యాత్మక ప్రాంతాలలో శా శ్వతంగా 11 రోజులపాటు పికె ట్స్ ఏర్పాటు చేసి పర్యవేక్షించ డం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా గణపతి మండపా ల వద్ద మండప నిర్వహకులు పోలీసు సూచించినటువంటి సూచనలను పాటించాలని తె లిపారు. సాయంత్రం ఐదు నుం డి 12 గంటల వరకు రిజర్వ్ బృందంతో చే ఫుట్ పెట్రోలింగ్ చేస్తూ గస్తీ నిర్వహించడం జరు గుతుందన్నారు. అదేవిధంగా గణపతి నిమర్జనం ప్రదేశాలైన టువంటి చాందా, పెన్ గంగా ప్రదేశాలలో మహిళా సిబ్బంది ని కేటాయించి బందోబస్తు ని ర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎ లాంటి అవాంఛనీయ సంఘట నలు చోటు చేసుకోకుండా 24 గంటలు కమాండ్ కంట్రోల్ సెం టర్ ద్వారా సిసిటీవీ కెమెరాల ను పర్యవేక్షిస్తూ సిబ్బందిని ఏ ర్పాటు చేయడం జరిగిందని తె లిపారు. ముఖ్యంగా సోషల్ మీడియా లో ఎలాంటి అసత్య ప్రచారాలు జరగకుండా సోషల్ మీడియా బృందం పర్యవేక్షి స్తుందని, ప్రజలను రెచ్చగొట్టే అసత్యాలను ప్రచారం చేసిన వారిపై, వాట్సాప్ గ్రూపు య జమానులపై చట్టపరమైన చ ర్యలు తప్పవని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డి ఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి పోతారం శ్రీని వాస్, పట్టణ సిఐలు పాల్గొన్నా రు.



# ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలతో పాటు ఇల్లు నిర్మించి ఇవ్వాలి.

## గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నేతావత్ రాందాస్ నాయక్

**జన్నారం,ఆగస్టు26(ప్రజాజ్యోతి)**

మండలంలోని జన్నారం గ్రామపంచాయతీ పరిధిలోని సర్వే నెంబర్ 72,73, 74, లో గల మూడు ఎకరాల ప్రభుత్వ సీలింగ్ భూమిలో ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలంతో పాటు ఇల్లు నిర్మించి ఇవ్వాలని గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నేతావత్ రాందాస్ నాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని జన్నారం గ్రామపంచాయతీకి చెందిన ఇల్లులేని నిరుపేదలతో కలిసి స్థానిక బస్టాండ్ నుంచి తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా బయలుదేరి తాసిల్దార్ రాజా మనోహర్ రెడ్డి కి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దున్నేవాడికే భూమి ఇవ్వాలన్నారు. ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి వెంటనే వారికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చచేశారు. లేకుంటే గ్రామీణ పేదల సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ పేదల సంఘం మంచిర్యాల జిల్లా కార్యదర్శి దారింగుల ఎల్లయ్య, జిల్లా సహాయక కార్యదర్శి బోడ కిషన్, జిల్లా ఉపాధ్యక్షులు ఎనుముల నరసయ్య , జిల్లా నాయకులు సున్నం రాజమౌళి దేవరకొండ సంధ్య, మోతే పురుషోత్తం కురిసింగ ఆనంద్ కట్టేకోల శాంతవ్వ, మహిళలు ఇల్లు లేని నిరుపేదలు పాల్గొన్నారు.



# వినాయక చవితి పురస్కరించుకొని రద్దీగా మారిన మంచిర్యాల పట్టణ మార్కెట్ వీధులు

## పండుగకు ఒక రోజు ముందే చుక్కల్లో ధరలు

**మంచిర్యాల, 26, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

నేడు వినాయక చవితి పురస్కరించుకొని మంచిర్యాల పట్టణ మార్కెట్ వీధులు రద్దీగా మారాయి .ముందే " కోయిల కూసింది " అనే సామెత లాగా పండుగకు ఒకరోజు ముందే గణపతి పూజకు కావాలసిన వివిధరకాల పత్రులు మార్కెట్ లో దర్శన మిస్తున్నాయి . వినాయక చవితి పూజలో 21 రకాల పవిత్రమైన ఆకులను ఉపయోగిస్తారు, వీటిని ఏకవింశతి పత్రాలు అంటారు. ఈ పత్రాలను గణపతికి అర్పించడం వలన ఆయన అనుగ్రహం లభిస్తుందని, కోరికలు నెరవేరుతాయని నమ్ముతారు. ముఖ్యమైన పత్రాలలో దూర్వా (గరిక), బిల్వ (మారేడు), తులసి, మామిడి, మరియు ఆప్తా ఆకులు ఉన్నాయి. వీటిని మంచిర్యాల పల్లె ప్రాంతాల నుంచి తెచ్చి అక్కడి ప్రజలు దేనికవి కుప్పలుగా పోసి అమ్ముతున్నారు . అన్ని కలిపి వంద నుంచి నూట యాభై రూపాయలకు ఇస్తున్నారు . ప్రతి ఏడాది తాము అడవులకు లేదా అవి దొరికే చోటకు వెళ్లి కష్టపడి అన్నిరకాల పత్రాలను , మామిడి ఆకులూ ఇలా అన్ని తెచ్చి ఇక్కడ అమ్ముతామని , వినాయకుని దయ వల్ల ఎద్దాడికి ఒకసారి తమకు కొన్ని నెలలకు సరిపడా ఆదాయం వచ్చి బ్రతుకులను వెల్ల దీస్తున్నామని వాటిని అమ్ముతున్న వారు తెలిపారు . ఇక రంగుల వినాయకులతో పాటు , మట్టి తో చేసిన బొజ్జ గణపయ్యలను కూడా అమ్ముతున్నారు . వినాయకుని ఎత్తును బట్టి చిన్న గణపతిని ప్రతిమలను యాభై రూపాయలనుంచి రెండు వందల రూపాయలకు అమ్ముతున్నారు . ఇక్కడ ముఖ్య విషయం ఏమిటంటే బొజ్జ గణపతి తో పాటు అయన వాహనం మట్టి తో చేసిన ఎలుక ను అలాగే హిందువుల సాంప్రదాయకంగా మట్టి తో చేసిన ఎద్లను కూడా పూజ జరిగే చోట పెట్టి పవితరంగా, భక్తీ శ్రద్దలతో వరాలు ఇచ్చి కాపాడే వినాకునికి పోజాలు చేయడం జరుగుతుంది . మార్కెట్ లో మట్టి విగ్రహాలు అమ్మే చోటా మట్టి తో చేసిన ఎలుక, ఎడ్లను కూడా మతి తో చేసిన గణపతి తో పాటు అమ్ముతున్నారు. ఈ విషయాలు ఇలా ఉంటె పూజకు కావలసిన అరటిపండ్లు, ఆపిల్స్ , దానిమ్మ తదితర పళ్ళ ధరలు, అలాగే చామంతి ,బంతి పూలు, గులాబి పూల ధరలు కూడా బాగా పెంచి అమ్ముతున్నారు .పండుగ వేల మార్కెట్ లో ఎంత ధరలు ఉన్నా కూడా ప్రజలు వీటిని కొనక తప్పడం లేదు మరి .పండుగకు ఒకరోజు ముందే (మంగళవారం ) ఇలా ధరలు ఉంటే పండుగరోజు అనగా నేడు (బుధవారం ) ఇంకా ధరలు పెంచి అమ్మకాలు జరిపితే ఎలా అని జనాలు ముక్కున వేలు వేసుకుని ప్రస్నిస్తున్నారు . కాగా మంగళవారం సింగరేణి యాజమాన్యం శ్రీరాంపూర్ ఏరియాలో వినాయకుని మట్టి విగ్రహాల ను ఉచితంగా ఉద్యోగులకు అందజేశారు . అలాగే మంచిర్యాల పట్టణంలో కూడా జిల్లా కలెక్టర్ కార్యాలయం లో , కొన్నిచోట్ల స్వచండ సంస్థలు, హిందూ సంస్థలు వినాయకుని మట్టి విగ్రహాల ను ఉచితంగా పంచారు .







# ఉద్యోగ ధర్మం నిర్వర్తిస్తేనే సమాజంలో గుర్తింపు



దండేపల్లి, ప్రజాజ్యోతి: ఉపాధ్యాయులు తమ ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తించిన నాడే సమాజంలో గుర్తింపుతో పాటు సంతృప్తి పొందుతారని జిల్లా బాలికల అభివృద్ధి అధికారిని విజయలక్ష్మి సూచించారు. మండలంలోని వెలగనూర్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 31న పదవీ విరమణ పొందుతున్న జీవశాస్త్ర ఉపాధ్యాయుడు శ్రీధర్ రావు, ఇటీవల పదవి విరమణ పొందిన కృష్ణకుమారిని మంగళవారం ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వీరిద్దరూ పాఠశాల అభివృద్ధికి ఎంతో సేవ చేశారని,వీరి స్ఫూర్తితో ఉపాధ్యాయులు ముందుకు సాగాలని కోరారు. అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులు వీరిని శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ భూతంతో ప్రజల ప్రాణాలకు హాని

**మంచిర్యాలరూరల్ ఆగస్టు26(ప్రజాజ్యోతి )**

నేటి సమాజంలో పెరిగిపోతున్న ప్లాస్టిక్ భూతం మన భవిష్యత్తులో ఒక మహమ్మారిగా మారి సారవంతమైన భూమిని కలుషితం చేస్తుంది. మంచిర్యాల జిల్లాలోని 18 మండలాలలో ప్లాస్టిక్ వినియోగం అత్యధికంగా ఉపయోగిస్తున్నట్లు తెలుస్తుంది. మంచిర్యాల జిల్లా పారిశ్రామికంగా, వ్యాపార రంగంలో ముందంజలో ఉంది. వ్యాపారస్తులు ప్రతి రోజు వారి కార్యకలాపాలలో ప్లాస్టిక్ ని ప్రభుత్వ నిబంధన మేరకు 50 మైగ్రాన్స్ మాత్రమే వినియోగించాలని ఆదేశాలు ఉన్న వ్యాపారస్తులు వారి ఇష్ట రాజ్యాంగ ప్లాస్టిక్ కవర్లను వినియోగిస్తూ సారవంతమైన భూమిని వాతావరణాన్ని కలుషితమవడానికి కారణమవుతున్నారు. ప్రజలు సైతం వారి జీవితంలో ప్లాస్టిక్ ని ఒక భాగంగా వినియోగిస్తూ అనారోగ్య పాలవుతున్నారు. ప్లాస్టిక్ వినియోగించడం వల్ల వచ్చే అనర్థాల వలన భవిష్యత్తులో ప్రజలు ఎదుర్కొనే సమస్యలు తీవ్ర రూపాన్ని దాలుస్తాయి. ప్లాస్టిక్ లో ముఖ్యంగా కవర్లు, వాటర్ బాటిల్స్, ప్లాస్టిక్ కుర్చీలు, ప్లాస్టిక్ డబ్బాలు అధిక శాతం ప్రజలు వినియోగిస్తున్నారు. ఒక ప్లాస్టిక్ కవర్ భూమిలో కరగడానికి కొన్ని వందల ఏళ్ళు సమయం అవసరమవుతుందని నిపుణుల అంచనా, ఇలాంటి పరిస్థితుల్లో రేపటి భవిష్యత్తులో ముందు త్వరలో వారికి కలుషితమైన వాతావరణాన్ని భూమిని అందించిన పాపం మన అందరిదీ అవుతుంది.

# పి.ఓ.పి విగ్రహాలు వద్దు మట్టి వినాయకులే ముద్దు



**జన్నారం,ఆగస్టు26(ప్రజాజ్యోతి)**

ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారుచేసిన విగ్రహాలు వద్దు మట్టి వినాయకులే ముద్దు అని వివేకానంద పాఠశాల కరస్పాండెంట్ అమరగొండ సతీష్ గౌడ్ అన్నారు. మట్టి వినాయకులను ప్రతిష్టించి పూజించాలని మండలంలోని కలమడుగు వివేకానంద ఆంగ్లమ పాఠశాల విద్యార్థులు మంగళవారం రోజున మట్టితో తయారుచేసిన వినాయకుడు ప్రతిమలను కలమడుగు గ్రామంలో పంపిణీ చేశారు ఈ సందర్భంగా కరస్పాండెంట్ సతీష్ గౌడ్ మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలు వాడకం వలన పర్యావరణానికి హాని కలుగుతుందని, అంతేకాకుండా నీటిని కలుషితం చేసి జలచరాలకు హాని కలుగుతుందని కావున మట్టి వినాయకుల్ని పూజించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# మట్టితో చేసిన గణపతులను పూజిద్దాం భావితరాలను కాపాడుదాం

**ఆసిఫాబాద్, ఆగస్టు 26 (ప్రజాజ్యోతి)**

ఆసిఫాబాద్ జిల్లాలో ప్రజలందరూ మట్టితో చేసిన గణపతులను పూజిద్దాం భావితరాలను కాపాడుదాం అని,జాతీయ మానవ హక్కుల కమిటీ పేర్కొన్నారు. ఆసిఫాబాద్ జిల్లా ఆధ్వర్యంలో జిల్లా చైర్మన్ రాథోడ్ రమేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి శశాంక్,జిల్లా జాయింట్ సెక్రెటరీ సాయికుమార్ లు జిల్లా కేంద్రంలోని ప్రజలకు మట్టి గణపతి విగ్రాహాలను ఉచితంగా పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ.. మట్టితో చేసిన గణపతులను పూజిద్దాం భావితరాలను కాపాడుదాం అన్నారు. పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతి విగ్రహలను పూజించడమే శ్రేయస్కరని తెలిపారు. ప్రకృతి వరప్రసాదమైన మట్టితో చేసిన విగ్రహాలనే ఉపయోగించాలన్నారు. మట్టి విగ్రహాలను పూజిద్దాం, మన చెరువులను కాపాడుకుందాం అని ప్రజలకు సూచించారు.



# రియల్ ఎస్టేట్ ఢమాల్! వ్యాపారస్తుల బెంబేలు!

**మంచిర్యాల రూరల్ ఆగష్టు 26(ప్రజాజ్యోతి )**

మంచిర్యాల జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార రంగానికి పెట్టింది పేరుగా మార్మోగిన సంగతి అందరికీ తెలిసిందే. కానీ నేటి పరిస్థితుల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారులు తీవ్ర నిరాశకు గురవుతున్నారు.2023 అసెంబ్లీ ఎన్నికల ముందు 6నెలల కాలం ముందుగానే రియల్ ఎస్టేట్ వ్యాపారం పూర్తిగా పడిపోయిందని వ్యాపారస్తులు వారి బంధువుల వద్ద వాపోతున్నారు. అసెంబ్లీ ఎన్నికలు జరిగి 2 సంవత్సరాలు సమీపిస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారం ఏమాత్రం పుంజుకోని పరిస్థితి నెలకొంది. వ్యాపారస్తులు భూములను సేకరించి పెట్టుబడులు పెట్టి వెంచర్లుగా ఏర్పరిచి ప్లాట్ల అమ్మకానికి కస్టమర్ల దేవుళ్ళకై వేచి చూస్తున్నా ప్లాట్ల వైపు కన్నెత్తి చూసిన నాధుడు కరువయ్యాడట, వ్యాపారస్తులు వారి స్థిరాస్తులతో పాటుగా వారి బంధువుల వద్ద తీసుకున్న అప్పులకు వడ్డీలు చెల్లించలేక తీవ్ర ఆందోళన చెందుతున్నట్లు వారి కుటుంబ సభ్యులు వారి బాధలను ఇరుగుపొరుగు వారి దగ్గర వెళ్ళబోసుకుంటున్నారు.ఈ రియల్ ఎస్టేట్ వ్యాపార రంగం ఈదుస్థితికి రావడానికి కారణం భూముల ధరలు ఆకాశాన్ని అంటడం వలన ప్లాట్లను కొనుగోలు చేయడానికి ఎవరు ముందుకు రావడంలేదని నిపుణులు పేర్కొంటున్నారు. కొంతమంది ఘరానా మోసగాళ్లు రియల్ ఎస్టేట్ కంపెనీల పేర్లతో ఏజెంట్లను నియమించుకొని లక్షల రూపాయల కమిషన్ ఆశ చూపి అమాయకమైన ప్రజల నుండి లక్షల రూపాయలు వసూలు చేసి వ్యాపారసంస్థలు బోర్డుతిప్పిన చేదు ఘటనలు సైతం దీనికి తోడవడం వలన రియల్ ఎస్టేట్ వ్యాపారం కొనసాగడం కష్టతరమవుతుందని తెలుపుతున్నారు.జిల్లా ప్రాంగణంలోని సబ్ రిజిస్ట్రర్ల ఆఫీస్ లో సైతం డాకుమెంట్స్ రిజిస్ట్రేషన్ల సంఖ్య సైతం పడిపోయినట్లు సమాచారం. ఇలాంటి పరిస్థితుల్లో రియల్ ఎస్టేట్ వ్యాపార రంగం ఉనికిపుచ్చుకోవడం కష్టతరమైందని రియల్ ఎస్టేట్ నిపుణులు భావిస్తున్నారు.

# మంచిర్యాల నగర పాలక సంస్థ కార్యాలయంలో ఫుడ్ ఫెస్టివల్ స్టాల్ ల ప్రదర్శన

మంచిర్యాల, 26, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):
మంచిర్యాల నగర పాలక సంస్థ కార్యాలయంలో ఫుడ్ ఫెస్టివల్ స్టాల్ ల ప్రదర్శనను మంగళవారం ఏర్పాటు చేశారు . మున్సిపల్ సిడిఎంఏ, డైరెక్టర్ అఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ హైదరాబాదు అధికారుల ఆదేశానుసారము మంచిర్యాల నగర పాలక సంస్థ కార్యాలయంలో వివిధ రకాల ప్రోడక్ట్ అలాగే ఫుడ్ ఫెస్టివల్ స్టాల్ లు ,రక రకాల వస్తువులతో స్టాల్స్ లను ప్రదర్శనలను ఏర్పాటు చేశారు. నగర పాలక సంస్థలలో వందరోజుల కార్యక్రమంలో భాగంగా "ఇందిరా మహిళా శక్తి యూనిట్" ద్వారా ఉపాధి పొందిన స్వయం సహాయక సంఘ సభ్యులచే, మెప్మా అలాగే మున్సిపాలిటీ ఆధ్వర్యం లో వీటిని ఏర్పాటు చేశారు. ఫుడ్ ఫెస్టివల్ స్టాల్ ల ప్రదర్శన ను నగరపాలక సంస్థ కమిషనర్ సంపత్ కుమార్ ప్రారంభించారు. వీటిని చూడడానికి అలాగే కొనడానికి పెద్ద ఎత్తున మహిళలు తరలివచ్చారు. వీటిని చూసిన స్టాల్స్ వ్యాపారులు ఇలాంటి స్టాల్స్ లను మళ్లీ కూడా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ సంపత్ కుమార్ తోపాటు మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ రాజ్ మనోహర్ , బ్యాంకు శ్రీనిధి ఆర్ఎం, మెప్మా టిఎంసి చంద్రయ్య, సిఓ లు అరుణ , సరోజ లు, డిఈవో సునీత, పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు జ్యోతి, మెప్మా ఆర్పీలు, ఎస్ హెచ్ జి పాల్గొన్నారు.




# సమస్యలతో కొట్టు మిట్టాడుతున్నాం! విద్యుత్ డోర్లు తెరిచే ఉన్నాయి

## చావాలని అయితే... కాదు కదా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి

**ఆసిఫాబాద్, ఆగస్టు 26 (ప్రజాజ్యోతి)**



ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం కిష్టాపూర్ గ్రామంలోని ఎస్సి కాలనీ, గ్రామం పలు సమస్యలతో కొట్టుమిట్టాడుతుందని, బురదలో అస్తవ్యస్తంగా ఉందని, గ్రామస్తులు,స్థానికులు వాపోతున్నారు.రాకపోకలు తీవ్ర ఇబ్బందులు, అంతరాయం కలుగుతుందన్నారు. రహదారి ప్రయాణంలో వాహనాలు రహదారిపై ఉన్న గుంతల్లో పడే పరిస్థితులు లేకపోలేదన్నారు. రహదారిపై విపరీతంగా నిలిచిన బురద నీరని, నీటి గుంట అలుముకుని ఉందని,అధికారులు దానికి మరమ్మత్తులను చేసి పూడ్చడం లేదని, ఎస్సీ కాలనీవాసులు, గ్రామస్తులు ఆరోపించారు. గ్రామ సచివాలయ సిబ్బందికి పలుమార్లు విన్నవించిన ఫలితం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఎస్సి కాలనీకి చెందిన దుర్గం మోహన్ అనే వ్యక్తికి హార్ట్ స్ట్రోక్ వస్తే వారి ఇంటికి ఆటో వెళ్లడానికి వీలు లేకుండా రోడ్డు చెడిపోయిందన్నారు. ఇలా గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,అధికారులు దయచూపాలని కోరుతున్నారు. ఎస్సి కాలనీలోని నాలిలలో అనేక మురుగు, చెత్తాచెదారం పేరుకుపోయి ఉందని, మురికి నీటిని పారద్రోలని ఎస్సి కాలనీ వాసులు కోరారు.అధికారులకు చెప్పిన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, పట్టించుకోకుండా వదిలేస్తున్నారని,మురుగు శుభ్రం చేయడం లేదని ఆరోపించారు.దీంతో అనారోగ్య బారిన పడి ఆరోగ్యాన్ని బాగు చేసుకునేందుకు. ఆసుపత్రిలలో డబ్బులు చెల్లించుకోలేకా..పెట్టె స్థోమత లేక అనారోగ్యంతో మంచనా పడి ఉంటున్నామని,అధికారులు గ్రామంలో కూరుకుపోయిన మురుగును శుభ్రపరచాలన్నారు.
ఇదేం బాగోతం...!ప్రమాదంలో ఉందని మరిచారా.. చావాలని చూస్తున్నారా
అవును ఇది చూస్తే అలానే ఉందని అనిపిస్తుందని,అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, ప్రజలంటున్నారు. అధికారుల పనితీరు,ప్రజల ప్రాణాలకు రక్షణ కరువైనట్లు తెలుస్తుంది. ఈ ఘటన గ్రామంలో విద్యుత్ స్తంభాలకు అమర్చిన విద్యుత్ మీటర్ బహిరంగంగా ఉంచుతున్నారని,గ్రామస్తులు, స్థానికులు తెలిపారు. విద్యుత్ మీటర్లు ఆ విధంగా మూసివేయకుండా ఉంటే అటుగా ఎవరైనా పిల్లలు తెలియకుండా, పెద్దలు ప్రమాదవశాత్తు తాకిన జరగరాని ప్రమాదం చూసిస్తుందని ఆందోళన చెందుతున్నారు పిల్లలకి,గ్రామస్తులకు విద్యుత్ డోర్లు తెరిచే ఉండటంతో గ్రామంలో బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నామని,అసలే వర్షాలు కురుస్తున్నాయని,విద్యుత్ మీటర్ల డోర్లను బిగించాలని,గ్రామస్థులు, స్థానికులు, ఎస్సి కాలనీ వాసులు కోరుతున్నారు.ఉన్నతాధికారులు స్పందించి తమ ఊరు సమస్యలను ,రహదారిని బాగుచేయాలని అధికారులను వేడుకుంటున్నారు.

# ప్రభుత్వ ఉన్నత పాఠ శాలలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని

## ఇందిరమ్మ ఇండ్ల కమిటీ కి ప్రత్యేక అధికారి ఎవరు లేరని వెంటనే స్పెషల్ ఆఫీసర్ను నియమించాలని

## జిల్లా అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారితో మాట్లాడి ఫిర్యాదు చేసిన మాజీ వరల్డ్ సభ్యులు ఇఫత్ హుస్సేన్

**సిర్పూర్ టౌన్: ఆగస్టు 26. ప్రజా జ్యోతి న్యూస్:**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)మండల కేంద్రంలోని జెడ్పిఎస్ఎస్ ఉన్నత పాఠశాలలో జిల్లా అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి పర్యటనలో భాగం గా మండల కేంద్రానికి చెం దిన మాజీ వార్డ్ సభ్యులు మొహమ్మద్ ఇఫత్ హుస్సే న్ అదనపు కలెక్టర్ దీపక్ తివారితో మాట్లాడుతూ!జడ్పీఎస్ఎస్ ఉన్నత పాఠశాలలో పిల్లలకు ఆర్ ఓ వాటర్ ప్యూరిఫైయర్ ప్లాంట్ లేదని, విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని, పిల్లల సమస్యలను దృష్టి లో తీసుకొని వెంటనే వారి కి త్రాగడానికి ఆర్వో వాటర్ పూరిఫియర్ ప్లాంటును ఏర్పాటు చేయాలని అదే విధంగా గ్రామ పంచాయ తీకి సంబంధించిన



ఇందిరమ్మ ఇండ్ల కమిటీ కు ప్రత్యేక అధికారి ఎవరు లేరని అధికారి లేకపోవడం వల్ల ఎలాంటి పనులు జర గడం లేదని అర్హులైన ప్రజ ల ఎంపిక చేయడం, ప్రస్తు తం ఇందిరమ్మ ఇంటి పథ కాలో అర్హులై ఇప్పటికే లబ్ధి దారులుగా ఉన్న వారి యొక్క పనులు చేయడం లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అందు వల్ల సిర్పూర్(టి) మండల కేంద్రంలోని గ్రామ పంచా యతీ సంబంధించిన ఇందిరమ్మ ఇండ్ల కమిటీ కి పర్యవేక్షణ అధికారిగా ఒక ప్రత్యేక అధికారిని నియ మించాలని ఫిర్యాదు చేశారు. పై విషయాన్ని సానుకూలంగా స్పందిం చిన అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి వెంటనే చర్యలు చేపట్టి సమస్యలు పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు.



# పండగలు ప్రశాంతంగా జరుపుకోవాలని...

**బేజ్జూర్ ఆగస్టు26(ప్రజా జ్యోతి):**

మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో అధికారుల ఆధ్వర్యంలో మంగళవారం వినాయక చవితి. ఈద్ మిలాద్‌ఉన్ నబి.పండగలు ప్రశాంతంగా జరుపుకోవాలని ఇరుమతాల పెద్దలకు తెలిపారు. ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తహసిల్దార్ రాంమెహన్.సిఐ సంతోష్ కూమార్.ఎస్సై సర్తాజ్ పాషా.ఎంపిడివో ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ . సోషల్ మీడియాలో మనో భావాలు దెబ్బతీసేలా పోస్టులుపెడితేకఠిన చర్యలు ఉంటాయని అన్నారు. వినాయక మండపాల వద్ద సిసి కెమెరా ఏర్పాటు చేస్తే బాగుంటుందని తెలిపారు. వాలంటీర్లు నియమాలు పాటించి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలుతీసుకోవాలి. అగ్ని ప్రమాదాలు జరగకుండా. పవర్ కనెక్షన్ . ప్రధాన వీధుల గుండా రోడ్డుపై ఏదైనా కరెంటు వైర్లు తీగలు ఇబంది ఉంటే డిపార్ట్మెంట్ కి ఇన్ఫర్మేషన్ ఇవ్వాలని సబ్ ఇంజనీయర్ తేలిపారు. డీజేలకు అనుమతి లేదు . లక్కీ డ్రా కార్యక్రమాలు నిర్వహించరాదు. నిమజ్జన కార్యక్రమం చేసేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకొని ఎలాంటి ఎవరికీ



ఇబ్బంది కలగకుండా భక్తి భావనతో విజయవంతం చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరు పరస్పరం సహకరించుకొని శాంతియుతంగా పండుగలనుజరుపుకోవాలని అన్నారు. ఎవరికీ ఇబ్బందులు ఎక్కడ జరిగిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రతి ఒక్కరు పోలీసులకు సహకరించాలని సూచించారు.ఈకార్యక్రమంలో ఎపిఓ గౌరి శంకర్.సబ్ ఇంజనీయర్.కార్యదర్శులు.పండగ నిర్వహాన సభ్యులు అమిరోద్దిన్.కోంద్రనరేందర్ గౌడ్.తాజోద్దిన్. జిల్లాలసుదాకార్ గౌడ్.నౌషద్.షౌఖత్ఆలీ.ఎ పాల్గొన్నారు...

# మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్ షిప్ పోటీలు



**మందమర్రి , ఆగష్టు 26(ప్రజాజ్యోతి):**

మందమర్రి పట్టణంలోని కమ్యూనిటీ హాల్ వేదికగా ఆదివారం రాష్ట్ర స్థాయి కరాటే పోటీలు జరగనున్నట్లు ప్రెస్ క్లబ్ కేంద్రంగా నిర్వహించిన సమావేశంలో రంగు శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా రంగు శ్రీనివాస్ మాట్లాడుతూ డ్రంకెన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో కరాటే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి విద్యార్థులు పోటీలకు హాజరు కానున్నట్లు అవసరమైన వసతి భోజన సదుపాయాలును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు హరికృష్ణ, ప్రధాన కార్యదర్శి రవి, కోశాధికారి రామ్మోహన్, కృష్ణ, అనూష తదితరులు పాల్గొన్నారు

# మట్టి గణపతితోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుంది



దండేపల్లి, ప్రజాజ్యోతి : మట్టి గణపతులతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని గూడెం దేవస్థాన కార్యనిర్వాహణాధికారి సంకటాల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం తెలంగాణ అన్నవరంగా ప్రసిద్ధి చెందిన గూడెం శ్రీ రమసహిత సత్యనారాయణ స్వామి ఆలయంలో మట్టి గణపతులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉన్నత అధికారుల ఆదేశాల ప్రకారం పర్యావరణ పరిరక్షణ కొరకై ఉచితంగా మట్టి గణపతులను పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరి్డెంట్ బి శ్రీనివాస్,ప్రతాప్ సింగ్, కెవి సత్యనారాయణ, అర్చకులు గోవర్ధన రఘుస్వామి, సంపత్ స్వామి, సురేష్ స్వామి ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా గణేషుడి శోభాయాత్ర..



మందమర్రి, ఆగష్టు 26 (ప్రజాజ్యోతి ): పట్టణంలో శ్రీ లక్ష్మి విజయ గణేష్ మండలి అధ్వర్యంలో సోమవారం రాత్రి భారీ గణేష్ విగ్రహాన్ని పెద్ద ఎత్తున ఊరేగింపుగా మండపానికి తరలించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ జిల్లా జెడ్పీ చైర్మన్ నల్లాల భాగ్య లక్ష్మి, మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, కాసిపేట కాంగ్రెస్ నాయకుడు రత్నం ప్రదీప్, గదాం జనార్దన్ లు శోభాయాత్రను ప్రారంబించారు. దీపక్ నగర్ ఓల్డ్ సినిమా థియేటర్ వద్ద ఏర్పాటు చేసిన మండపానికి గణేష్ మండలి రామేశ్వర్, రవి కిరణ్ సాయి వర్మ శివకుమార్ సురేందర్ మహేష్ ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనాలతో మార్కెట్ మీదిగా భారీ ర్యాలీతో విగ్రహాన్ని తరలించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు భాగ్య లక్ష్మి దంపతులు మాట్లాడుతూ ఎంతో భక్తి శ్రద్ధలతో జరిగి గణేష్ నవరాత్రులు శాంతియుత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని అన్నారు.

# మండల విద్యార్థులు ముందుండాలి



**దండేపల్లి, ప్రజాజ్యోతి:**

దండేపల్లి మండల విద్యార్థులు అక్షరాస్యతలో ముందు ఉంచాలని ఎంఈఓ దుర్గం చిన్నయ్య అన్నారు. మంగళవారం మండల స్థాయి ఉల్లాస్(సమాజంలోని అందరికీ జీవితకాల అభ్యాసంపై అవగాహన) ఎన్ఐఎల్ పి(న్యూ ఇండియా లిటరసీ ప్రోగ్రాం) కార్యక్రమంను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సంగర్స్ రాజేశ్వరరావు,సంగోజు లక్ష్మణాచారి, పోలంపల్లి రామరాజు మండలంలోని ప్రతీ గ్రామపంచాయతీకి ఒక ఉపాధ్యాయుడు, వివోఏలు పాల్గొన్నారు.

# మిత్ర మండలి గణేషుడి ఊరేగింపు..

**మందమర్రి, ఆగష్టు 26 ( ప్రజాజ్యోతి ):**

యాపల్ ప్రాంతంలోని అబ్రహం నగర్ బస్తీలో శ్రీ సిద్ధి వినాయక మిత్ర మండలి ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం భారీ విగ్రహాన్ని మండపానికి చేర్చారు. ఓల్డ్ బస్టాండ్ నుండి యపాల్ వరకు మంగళహారతులు మంగళవాయిద్యాల నడుమ విగ్రహాన్ని ఆగమనం శోభయాత్రగా తీసుకువెళ్లారు. నవరాత్రుల సందర్భంగా శ్రీ సిద్ధి వినాయక మిత్ర మండలి ఏర్పాటు చేసిన మండపంలో గణనాధునికి ప్రత్యేక పూజలు చేయనున్నారు. మున్సిపాలిటీలో కొలువుదీరనున్న గణేష్ మండపాలను మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు నేరుగా వెళ్లి పరిశీలిస్తున్నారు. ఈ క్రమంలో గణేష్ మిత్ర మండలి సభ్యులు మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగును ఘనంగా సన్మానించారు. ఈ శోభాయాత్రలో పిండి సురేష్, బొద్ది రెడ్డి సదా శివారెడ్డి, బొద్ది రెడ్డి వెంకటరెడ్డి, మహేష్, ఆకాష్, కమలాకర్, అభిరామ్, పండు, పార్థు పాల్గొన్నారు.



# సింగరేణి స్థలం కబ్జా

**రామకృష్ణాపూర్, ఆగష్టు 26(ప్రజాజ్యోతి):**

క్యాతనపల్లి మునిసిపాలిటీ పరిధిలోని లక్షలు విలువచేసే సింగరేణి స్థలాన్ని ఆలయం పేరిట కాజేసే యత్నం చేస్తున్నారు. సింగరేణి ఆస్తులను పరిరక్షించాల్సిన అధికారులు సైతం ఈ కబ్జాకు సహకరిస్తున్నారు. వివరాల్లోకి వెళితే సూపర్ బజార్ చౌరస్తా దగ్గరలో పట్టణ నడిబొడ్డున దాదాపు ఎనిమిది నుండి పది గుంటల సింగరేణి స్థలాన్ని కబ్జా చేసి కన్యకాపరమేశ్వరి ఆలయం పేరిట ఓ కుల సంఘం వారు గత సంవత్సరం ఆ స్థలం చుట్టూ సిమెంట్ బ్రిక్స్ తో ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టగా వివిధ పత్రికలల్లో వచ్చిన కథనాలను ఆధారం చేసుకుని సమాచారం అందుకున్న సింగరేణి అధికారులు ఈ నిర్మాణానికి ఎటువంటి అనుమతులు లేవని నోటీసులు అంటించి సిమెంట్ బ్రిక్స్ లతో ఏర్పాటు చేసిన ప్రహరీ గోడను కూల్చివేసారు. అనంతరం ఆ స్థలం చుట్టూ తమదైన శైలిలో కంచె వేసారు. ఈ కంచె ఏర్పాటు చేసే సమయంలో కొందరి రాజకీయ నాయకుల మాటలకు తలొగ్గిన సింగరేణి సిబ్బంది ఆ స్థలాన్ని కాపాడటం కోసం కంచె వేసారో లేక ఆ సంఘం వారి రక్షణకోసమే వేసారో అన్నట్టు అంత అందంగా సింగరేణి సంస్థ డబ్బులతోనే ఆ సంఘం వారికి తమ కార్యక్రమాలను నిర్వహించుకునేందుకు వీలుగా సింహ ద్వారం వదిలిపెట్టి కంచె వేసారు. ఇక్కడనే కొందరు సింగరేణి అధికారులు తమ చేతివాటాన్ని ప్రదర్శించి కబ్జాకు సహకరిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. తాజాగా ఇదే స్థలంలో వినాయక మండపం పేరిట తాత్కాలిక అనుమతులు తీసుకొని వెనక భాగంలో శాశ్వత నిర్మాణం చేపట్టారు. ఈ విషయం ఆనోటా ఈ నోట బయటకు రాగా విషయం తెలుసుకున్న ఆ కులసంఘం వారు హుటాహుటీన ముందున్న షెడ్డును తొలగించి ఇక్కడ ఏ నిర్మాణం చేపట్టలేదు అన్నట్లుగా వెనకాల ఉన్న నిర్మాణానికి రూటు క్లియర్ చేసుకున్నారు. నిరుపేదలు తమ పొట్టకూటి కోసం చిన్న చిన్న టేలాలు ఏర్పాటు చేసుకుంటే వాటిని అడ్డుకునే ఈ సింగరేణి అధికారులు డబ్బు పలుకుబడి ఉన్న ఈ సంఘానికి ఎందుకు వత్తాసు పలుకుతున్నారని సింగరేణి సంస్థ సి అండ్ ఎమ్ డి తక్షణమే స్పందించి విలువైన సింగరేణి ఆస్తులను పరిరక్షించాలని కబ్జాకు సహకరిస్తున్న సింగరేణి అధికారులపై విజిలెన్స్ ఎంక్వైరీ చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. సందట్లో సడేమియా అంటూ అదే కుల సంఘానికి చెందిన మాజీ ప్రెసిడెంటు ఆ స్థలంలోని కొంత భాగాన్ని కబ్జా చేసుకుని ఇది అంతా నాదే అని హుకుం జారీ చేసాడు. అంతా తెలిసి ఏమి చేయాలో తెలియని నిస్సహాయ స్థితిలో ఆ సంఘం వారు ముక్కున వేలేసుకుని ఒకింత ఆశ్చర్యానికి గురైయ్యారు. అసలుకే మోసం వస్తుందని వెంటనే అతనిని ప్రెసిడెంట్ పదవినుంచి తప్పించారు. ఆ కబ్జా స్థలానికి కూడా కంచె నిర్మించలేదు ఈ సింగరేణి అధికారులు. ఆ స్థలానికి రాచ మార్గం కోసం అడ్డుగా ఉన్న కాలువపై రాకపోకలు నిర్వహించుకునేందుకు సిమెంటుతో ర్యాంపు నిర్మాణం చేయించుకున్నాడు.



# మందు బాబులకు అడ్డ ఠాగూర్ స్టేడియం



**కోల్ బెల్ట్ (ఆర్కేపీ) ఆగస్టు 26 (ప్రజా జ్యోతి):**

మందమర్రి ఏరియా రామకృష్ణాపూర్ ఠాగూర్ స్టేడియం మందు బాబులకు అడ్డాగామారింది. ఆరోగ్యం,మానసికోల్లాసానికి క్రీడలు,వాకింగ్,వ్యాయామం,యోగా చేయడానికి ప్రతి రోజు ఉదయం సాయంత్రం ఠాగూర్ స్టేడియంకు వచ్చే వారికి ఎక్కడ చూసిన మద్యం సీసాలు దర్శనమిస్తున్నాయి. కోల్ ఇండియా,రాష్ట్ర,జిల్లా స్థాయి క్రీడా పోటీలకు వేదిక అయిన ఠాగూర్ స్టేడియం ఇప్పుడు సింగరేణి అధికారుల పర్యవేక్షణ కరువయ్యింది. మద్యం ప్రియులకు అడ్డాగా మారిన ఠాగూర్ స్టేడియంపై సింగరేణి అధికారులు,పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని వాకర్లు క్రీడాకారులు స్థానికులు కోరుకుంటున్నారు.

# బెల్లంపల్లి వాసికి సేవారత్న పురస్కారం

**బెల్లంపల్లి ఆగస్టు 26(ప్రజాజ్యోతి)**

బెల్లంపల్లికి చెందిన కొండబాబు సేవారత్న-2025పురస్కారాన్ని అందుకున్నారు. కొండబాబు చేపట్టిన సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి హైదరాబాద్ రవీంద్రభారతిలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మదర్ ఫౌండేషన్ ద్వారా 'సేవారత్న పురస్కారాన్ని' ప్రధానం చేశారు. సేవారత్న పురస్కారంతో బాధ్యత మరింత పెరిగిందన్నారు. రానున్న రోజుల్లో తను సేవా కార్యక్రమాలను నిర్విరంగా చెస్టానాని చెప్పారు.

# హ్యాండపంప్ చెడిపోయి ఉన్న పట్టించుకొని అధికారులు

**వాంకిడి,ఆగస్టు 26(ప్రజాజ్యోతి )**

కాగజ్ నగర్ మండలంలోని కో యావాగు గ్రామపంచాయతీ 2 లోని నంబర్ నాలుగు నెలల నుండి హ్యాండపంప్ చెడిపోవడంతో నీళ్లకు అనేక రకాలుగా ఇబ్బందుల కు గురి అవుతున్న మహిళలు,మిసన్ భగీరథ లైన్ ఉన్నగాని పంపూలు సక్రమంగా రావడం లేదు. పేరుకే ఉన్నాయ్ .గత కాంట్రాక్ట్ ఒక ఫీట్ కూడా తవ్వకుండానే పైప్ లైన్ నిర్మాణం చేసినారు. అందువల్ల నే పైప్ లైన్ నీరు సక్రమంగా రావడం లేదు. అధికారులకు పంచాయతీ కార్యదర్శి కి ఎన్ని సార్లు తెలియచేసిన పట్టించుకోవడం లేదు. ఇక నైనా అధికారులు వెంటనే చర్యలు చేపట్టి మంచి నీరు అందించాలి అని ప్రజలు కొరుకుంటున్నారు. చేపట్టనియడల వార్డ్ మెంబెర్ మహిళలు అంత కలిసి నిరసన తెలియజేయడానికి సిద్ధంగా ఉన్నారు. అదే విధంగా వార్డ్ నెంబర్ 2 లో పారిశుద్ధా పనులు కూడా సరిగా లేవు. కనీసం బ్లీచింగ్ పౌడర్ కూడా వేయని దుస్థితి ఉంది.



# పాఠశాలలను తనిఖీలు చేసిన ఎంపీడీవో



**జైపూర్: ఆగస్టు 26 (ప్రజా జ్యోతి)**

గురుకుల పాఠశాలతో పాటు కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం ను మంగళవారం ఎంపీడీవో ఎంపీవో కలిసి తనిఖీలు చేపట్టారు,జైపూర్ మండలంలో ఉన్న పాఠశాలలను పరిశీలించడమే కాకుండా వారు ప్రత్యేకంగా విద్యార్థులతో కలిసి భోజనాలు చేసి విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు,ఈ మేరకు ఎంపీడీవో సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ యధావిధిగా ఉపయోగించే నీటి ట్యాంకులను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. భోజన సమీపంలో పరిశుభ్రత పాటించాలని తెలియజేశారు,విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా ప్రత్యేకమైన చొరవ తీసుకోవాలని తెలిపారు, దానితో వారు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి చేరుతారని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీవో సత్యనారాయణ గౌడ్, ఎంపీవో శ్రీపతి బాపు రావు, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ నాగేశ్వర రావు,కేజీబీవీ ఎస్ ఓ ఫణిబాల, పంచాయతి కార్యదర్శి బి. ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.

# ప్రజా ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి ఆగస్టు 26 ప్రజా జ్యోతి :**

ప్రజా సంక్షేమంలో భాగంగా ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆసుపత్రిలోని వార్డులు, ల్యాబ్, రిజిస్టర్లు, మందుల నిల్వలు, పరిసరాలను పరిశీలించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల సంక్షేమం పై ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఆసుపత్రిలోని వార్డులు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, రోగులకు అందించే ఆహారంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ తో కలిసి పట్టణంలో అమృత్ 2.0లో భాగంగా చేపట్టిన నీటి ట్యాంక్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. మిషన్ భగీరథ పథకంలో నల్లా కనెక్షన్ల ద్వారా ఇంటింటికి శుద్ధమైన త్రాగునీటిని అందించడం జరుగుతుందని, అమృత్ 2.0 ద్వారా అన్ని నివాసాలకు నీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో కొనసాగుతున్న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి మోహన్ తో కలిసి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం పాఠశాల, జూనియర్ కళాశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, తరగతి గదులు, వంటశాల, పరిసరాలను పరిశీలించారు. విద్య రంగ బలోపేతం దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరీ గోడ, అదనపు గదులు ఇతర సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. వంట సమయంలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని, వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పాఠశాలలో పాడైన ఆర్.ఓ. ప్లాంట్ స్థానంలో క్రొత్తది ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఇంటర్మీడియట్ ఎం.పి.సి. విద్యార్థులకు, 10వ తరగతి విద్యార్థులకు స్వయంగా పాఠ్యాంశాలు బోధించారు. విద్యార్థులను వార్షిక పరీక్షలకు సిద్ధం చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలి

## జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**కాగజ్ నగర్ , ఆగస్టు 26 (ప్రజాజ్యోతి ):**

జిల్లాలో గణేష్ నవరాత్రులు, నిమజ్జన కార్యక్రమాలను ప్రజలందరూ కలిసి ప్రశాంత వాతావరణంలో సంతోషంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. మంగళవారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలో గల పెద్దవాగు వద్ద గణేష్ నిమజ్జన స్థలాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, రెవెన్యూ, పోలీస్, మున్సిపల్, విద్యుత్ శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గణేష్ నిమజ్జన ప్రదేశం వద్ద మట్టి చదును చేయాలని, అవసరమైన చోట గుంతలను పూడ్చివేయాలని, విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిమజ్జనం జరిగే సమయంలో నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని, అవసరం మేరకు జనరేటర్ లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో నిమజ్జన ప్రదేశం వద్ద క్రేన్ ల ద్వారా నిమజ్జనం చేయాలని, భక్తులకు, వినాయక విగ్రహాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా నిమజ్జన కార్యక్రమం చేపట్టాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాగజ్ నగర్ తహసిల్దార్ మధుకర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కోట ప్రసాద్, విద్యుత్ శాఖ అధికారులు, పురపాలక సంఘం అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ




రామకృష్ణాపూర్, ఆగస్టు 26(ప్రజాజ్యోతి):

పర్యావరణ పరిరక్షణలో భాగంగా వినాయక చవితి పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆఫ్ రామకృష్ణాపూర్ వారి ఆధ్వర్యంలో మంగళవారం మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ లయన్ ఆడెపు తిరుపతి, ఇమీడియట్ ఫాస్ట్ ప్రెసిడెంట్ లయన్ గాజుల రాజేష్ కన్నా, పి.జెడ్.సి మంద వేణుగోపాల్, దేవేందర్ రెడ్డి, వేముల వెంకటేశం, గోక శ్రీనివాస్ పాల్గొన్నారు.

# మట్టి గణపతులతో పూజించండి: కవిత పిలుపు



వాంకిడి,ఆగష్టు 26( ప్రజాజ్యోతి)

కుంరంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం తెలంగాణ జాగృతి వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు, వాంకిడి మండల కేంద్రంలోని హనుమాన్ మందిర్ వద్ద ఈరోజు ఉదయం 10 గంటలకు మట్టి గణపతుల పంపిణి కార్యక్రమం జరగనుంది. ఈ సందర్భంగా, వాంకిడి మండల భక్త మహాశయులందరూ మట్టి గణపతులను తీసుకుని పూజించాలని కోరారు. పార్వతీదేవి మేని నలుగు మట్టి నుంచే అసలు గణపతి పుట్టాడని, అందుకే మట్టితోనే విగ్రహాన్ని పూజించడం వల్ల భక్తి, ముక్తి, శక్తి లభిస్తాయని, వినాయక చవితి పండగ ప్రకృతితో మమేకం అయి ఉందని తెలియజేస్తూ, అందరూ మట్టి గణపతులతో పూజించాలని పిలుపునిచ్చారు.

# బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకత పై సమీక్ష..

మందమర్రి , ఆగష్టు 26(ప్రజాజ్యోతి ):

ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం కేంద్రంగా మంగళవారం డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ అధికారి వెంకటేశ్వర్లు, జిఎం దేవేందర్ లు ఉత్పత్తి ఉత్పాదకత పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏరియా లోని భూగర్భ, ఉపరితల గనులను సందర్శించారు. బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకత పెంపొందించేందుకు తీసుకోవలసిన చర్యలపై సలహాలు సూచనలు చేశారు. ప్రతి ఒక్కరు అంకితభావంతో పని చేసినప్పుడే నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడానికి మార్గం సులువు అవుతుందని అన్నారు. వర్షాకాలంలో ఉత్పత్తికి విఘాతం కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం విజయ ప్రసాద్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ భూశంకరయ్య, కేకే గ్రూప్ ఏజెంట్ రాంబాబు, కె.కె ఓ.సి ప్రాజెక్ట్ ఆఫీసర్ మల్లయ్య, పర్సనల్ మేనేజర్ శ్యామ్ సుందర్, గని మేనేజర్ రామరాజు, ఏరియ సీనియర్ అధికారులు పాల్గొన్నారు.



# సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకైన వినాయక చవితిని ప్రజలందరూ ఆనందాల మధ్య జరుపుకోవాలి

## జి.ఎం.కార్యాలయం , సేవా భవన్ లలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ



మంచిర్యాల, 26, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):

శ్రీరాంపూర్ ఏరియ జనరల్ మేనేజర్ కార్యాలయంలో అలాగే నస్పూర్ కాలనీలోని సేవా భవన్ లో వినాయక మట్టి విగ్రహాలను మంగళవారం సింగరేణి సంస్థ తరపున పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్ఓటు జి.ఎం సత్యనారాయణ, సేవా అధ్యక్షురాలు శ్రీమతి ఉమారాణి శ్రీనివాస్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ, సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకైన వినాయక చవితిని ప్రజలందరూ ఆనందాల మధ్య జరుపుకోవాలని, తమ సంప్రదాయాలను పాటిస్తూనే పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలన్నారు. అలాగే మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలను పూజించాలని, భావితరాలకు మంచి పర్యావరణం అందించడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా , అధికారుల సంఘం శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షులు కె వెంకటేశ్వర్ రెడ్డి, ఇందారం ఉపరితల గని ప్రాజెక్ట్ ఆఫీసర్ ఏవీ రెడ్డి , ఏరియా రక్షణాధికారి విజయ్ కుమార్ , ఏరియా ఇంజనీర్ సాంబశివరావు , డీజీఎం వర్క్ షాప్ రవీందర్ , ఎన్విరాన్మెంట్ అధికారి హనుమాన్ గౌడ్ , సెక్యూరిటీ అధికారి జక్కా రెడ్డి , సీనియర్ పి.ఓ . పి కాంతారావు , ఐటీ ప్రోగ్రామర్ శ్రీనివాస్ , ఎస్టేట్స్ అధికారి మహేష్ , జనరల్ మేనేజర్ కార్యాలయ పిట్ కార్యదర్శి సందీప్ , సేవ సెక్రటరీ శ్రీమతి కొట్టి జ్యోతి, సేవా సభ్యురాలు , జనరల్ మేనేజర్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని సాధించే దిశగా అడుగులు వేయాలి

కాగజ్ నగర్ టౌన్,ఆగస్టు 26 (ప్రజా జ్యోతి):

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని వాటిని సాధించే దిశగా అడుగులు వేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలో బోడగుట్ట పైన గల ప్రధానమంత్రి శ్రీ జవహర్ నవోదయ విద్యాలయాన్ని సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లాతో కలిసి సందర్శించారు. విద్యార్థులు, అధ్యాపకులు బ్యాండ్ మేళంతో జిల్లా కలెక్టర్ కు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని



ఎంచుకొని విజయం వైపు అడుగులు వేయాలని తెలిపారు. ఈ విద్యా సంస్థలలో ప్రవేశం పొందేందుకు విద్యార్థు పోటీ పరీక్షలలో పాల్గొని ఉన్నతమైన మార్కులు సాధించి ప్రవేశం పొందారని, తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకూడదని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నవోదయ పాఠశాలలలో ప్రధానమంత్రి శ్రీ పథకం క్రింద అన్ని మౌలిక వసతులు కల్పించిందని, ఉపాధ్యాయులు, అధ్యాపకులు విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారాన్ని అందించి వారి ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

# మట్టి విగ్రహాలతో పూజలు చేద్దాం..



మందమర్రి,ఆగష్టు 26(ప్రజాజ్యోతి ):

మట్టి వినాయక ప్రతిమలతో పూజా కార్యక్రమాలు నిర్వహించాలని ప్రతి కుటుంబం తమ వంతుగా పర్యావరణకు దోహదపడాలని ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్ పిలుపునిచ్చారు. మంగళవారం ఏరియాలోని సి.ఈ.ఆర్ క్లబ్ వేదికగా ఏరియా జనరల్ మేనేజర్ దేవేందర్ అదేశాలతో పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్ మట్టి వినాయక ప్రతిమలను పట్టణ ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్యామ్ సుందర్ మాట్లాడుతూ పర్యావరణహిత మైనింగ్ కు మారుపేరుగా నిలుస్తున్న సింగరేణి సంస్థ, పర్యావరణహితంగా వినాయక చవితి పండుగను తమ ఉద్యోగులు నిర్వహించుకోవాలన్న ఉద్దేశంతో దశాబ్దం క్రితం నుండి మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేస్తుందని అన్నారు. ప్రజలు మట్టి ప్రతిమలతో వినాయక చవితిని ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారు చేసిన వినాయక ప్రతిమలు నిమజ్జనం అనంతరం చెరువులు కుంటలు, జలాశయాలలో జల కాలుష్యానికి కారణం అవుతున్నాయని అన్నారు. ఈ సమస్యను నివారించాలంటే మట్టి విగ్రహాలతో వినాయకుని పూజా కార్యక్రమాలు జరుపుకోవడం ఎంతో శ్రేయస్కరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.టి.యు.సి ఏరియా ఇన్చార్జి బ్రాంచ్ సెక్రటరీ కంది శ్రీనివాస్, సి.ఎం.ఓ.ఏ.ఐ అధ్యక్షులు రమేష్, ఎన్విరాన్మెంటల్ అధికారి వెంకటరెడ్డి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శంకర్, ఏఐటీయూసీ యూనియన్ నాయకులు బానయ్య తదితరులు పాల్గొన్నారు.

# సద్గురు పులాజి బాబా జన్మదిన మహోత్సవానికి రావాలని కలెక్టర్, ఎస్పీ ఎమ్మెల్యే పిఓ లకు ఆహ్వానం

జైనూర్, ఆగస్ట్ 26(ప్రజా జ్యోతి)

కొమురం భీమ్ అసీఫాబాద్ జిల్లా జైనూర్ మండలంలోని పట్నాపూర్ సిద్దేశ్వర సంస్థాన్ లో ఈనెల 30న నిర్వహించే సద్గురు శ్రీ శ్రీ పూలాజి బాబా జన్మదిన మహోత్సవ వేడుకలు హాజరుకావాలని కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే,




ఎమ్మెల్యే కోవలక్ష్మి,ఐటిడిఏ పిఓ కుష్బూ గుప్తా జిల్లా ఎస్పీ క్రాంతి, ఆసిఫాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కులకు ఆహ్వాన పత్రం అందించినట్లు కమిటీ అధ్యక్షులు కేశవ్ దాదా తెలిపారు. వారు కలిసిన వారిలో కమిటీ కార్యదర్శి దుక్రే సుభాష్,దాదా రావు, మగాడే విష్ణు,జనార్ధన్ తదితరులు పాల్గొన్నారని తెలిపారు.



# ప్రభుత్వ ఆదేశానుసారం ముఖ గుర్తింపు ద్వారా పింఛన్ల పంపిణీ

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి ఆగస్టు 26 ప్రజా జ్యోతి:**

ప్రభుత్వ ఆదేశాల ప్రకారం తపాలా శాఖ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాలలో పంపిణీ చేసే చేయూత పింఛన్లను ముఖ గుర్తింపు ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య లతో కలిసి తపాలా శాఖ పోస్ట్ మాస్టర్ లకు నూతన మొబైల్స్, 143 మంత్ర ఎల్ 1 డివైస్ లను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో తపాలా శాఖ ఆధ్వర్యంలో పంపిణీ చేసే చేయూత పింఛన్లను ముఖ గుర్తింపు ద్వారా పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో పింఛన్లు పంపిణీ చేయు తపాలా శాఖ పోస్ట్ మాస్టర్ లకు మొబైల్స్, అనుబంధ పరికరాలను అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి అంజయ్య, డి.పి.ఎం. అన్నాజీ, ఎ.పి.ఎం. రాజ్ కుమార్, తెలంగాణ ఆన్ లైన్ జిల్లా సమన్వయకర్తలు మహేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా విజ్ఞప్తి, ప్రజాజ్యోతిలో కథనం!ఎస్పి స్పందించనున్నారు

**ఆసిఫాబాద్, ఆగస్టు 26 (ప్రజాజ్యోతి)**

ప్రజాజ్యోతిలో వచ్చిన కథనానికి ఎస్పి స్పందించినున్నారు. ఎస్పి కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో త్వరలోనే మెసేజ్ యువర్ ఎస్పి కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ కాంతిలాల్ సుభాష్ పాటిల్. ప్రారంభించనున్నారని, జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా చైర్మన్ రాథోడ్ రమేష్ మంగళవారం తెలిపారు. కమిటీ విజ్ఞప్తి పై స్పందించిన జిల్లా ఎస్పీకి కృతజ్ఞతలు తెలియజేశారు. గతంలో జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా చైర్మన్ చేసిన ప్రకటన విజ్ఞప్తి కథనాన్ని ప్రజాజ్యోతి పత్రిక ప్రచురించిన విషయం తెల్సిందే. దీనిపై జిల్లా వ్యాప్తంగా పలువురు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజాజ్యోతి,మానవ హక్కుల కమిటీకి ప్రజల పట్ల మానవతా దుక్పథం ఉందని,పలువురు సామాన్య ప్రజలు భావిస్తున్నారు. మెసేజ్ యువర్ ఎస్పి కార్యక్రమాన్ని ప్రజలు ఏవిధంగా సద్వినియోగం చేసుకోవాలన్నది, కార్యక్రమానికి సంబంధించిన ఇతర సమాచారం తెలియాలంటే, మెసేజ్ యువర్ ఎస్పి కార్యక్రమాన్ని ఎస్పి ప్రారంభించాకా..తెలియనుందని,జిల్లా ప్రజలకు. ది ప్రశ్నార్ధకం.

# అటవి భూమిని అక్రమించవద్దు

**జన్నారం,ఆగస్టు26(ప్రజాజ్యోతి)**

అటవి భూమిని అక్రమించుకోవద్దని,ఆక్రమిస్తే చట్టరీత్యా కేసులు నమోదు చేయబడునని జన్నారం ఎఫ్డివో రాంమోహన్ గిరిజనులకు సూచించారు. మంగళవారం కవ్వాల టైగర జోన్ లోని ఇందన పెల్లి రేంజ్ కవ్వాల బీట్ లో గల పాలగోరి ప్రాంతంలో అక్రమంగా వేసుకున్న గుడిసెలను నే తొలగించాలని గిరిజనులకు సూచించారు. ఆ ప్రాంతానికి లక్షెట్టిపేట సీఐ రమణా మూర్తి, రేంజ్ అధికారి శ్రీధర్ చారి లతో పాలగొరి వెల్లిన ఎఫ్డిఓ రాంమోహన్, అక్కడ ఉన్న గిరిజనులతో నేరుగా మాట్లాడారు. అటవి భూమిలో అక్రమంగా గుడిసెలు వేసుకోవడం సరికాదని ఏదైన ఉంటే చట్టపరంగా ముందుకు వెల్లాలని కోరారు. ఆయన వెంట ఇందన్ పల్లి రేంజి అదికారి శ్రీదరాచారి, లక్షేటిపేట సిఐ రమణ మూర్తి, పోలీస్ , ఫారెస్టు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతి యుతంగా జరుపుకోవాలలి. ఎస్సై దుర్గం. మహేందర్.

**వాంకిడి, ఆగస్టు 26( ప్రజా జ్యోతి )**




వాంకిడి మండలం గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుత వాతావరణం లో ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్ ఐ దుర్గం. మహేందర్ అన్నారు., మంగళవారం సాయంత్రం వాంకిడి పోలీస్ స్టేషన్ లో మండపాల నిర్వాహకులతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఎస్ ఐ మహేందర్ మాట్లాడుతూ గణేష్ మండపాల వద్ద నాణ్యమైన ఎలక్ట్రికల్ వైర్లను వాడాలని, అగ్ని ప్రమాద నిరోధక చర్యలు పక్కాగా అమలు చేయాలనీ, సరైన పార్కింగ్ సదుపాయాన్ని ఏర్పాటు చేసు కోవాలని, ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా రోడ్ల పై మండపాలను ఏర్పాటు చేయవద్దన్నారు, అధిక శబ్దం కల్గించే సౌండ్ సిస్టమ్, డీజే ల వినియోగం నిషేధమని అన్నారు, మండపాల కమిటీ సభ్యులు పోలీసుల తో సమన్వయ%శీ% కల్గి ఉండాలని, సభ్యుల్లో ఎవరో ఒకరు 24 గంటల పాటు మండపం వద్ద ఉంటూ చూసుకోవాలని అన్నారు, మండపాలా వద్ద పేకాట ఆడడం గాని, మరే ఇతర అసా %శీ%ఘిక కార్యకలాపాలు జరగకుండా చూసుకోవాలని చూచించారు, ఎలాంటి మత సంబంధ విభేదాలు రాకుండా సోదరా భావం తో ఉండాలని, ఎవరైనా నిబంధనలకు విరుద్దంగా నడుచుకున్నట్లయితే వారి పై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు,, ఈ కార్యక్రమం లో మండపాల నిర్వాహకులు పసుపునూరి చంద్రశేఖర్, హన్మంత్, మురళి, శంకర్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు...

# మట్టి గణపతులను పూజించి పర్యావరణాన్ని కాపాడుకుందాం...

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి ఆగస్టు 26 ప్రజా జ్యోతి:**



వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మట్టి గణపతులను పూజించి పర్యావరణాన్ని కాపాడుకుందాం అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో టి.ఎన్.జి.ఓ. హౌసింగ్ బోర్డు కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన సిద్ధి వినాయక మండలి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర కాలుష్య నివారణ మండలి ప్రోత్సహించే పర్యావరణహితమైన బంకమట్టి వినాయకుడిని అందించి మట్టి వినాయకుని గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను పూజించాలని, కాలుష్యాన్ని నియంత్రించాలని తెలిపారు. పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తూ పర్యావరణం పై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. వివిధ రసాయనాలు, రంగులు ఉపయోగించి తయారు చేసే గణపతి విగ్రహాల కారణంగా పర్యావరణ సమతుల్యం దెబ్బతింటుందని, మట్టి వినాయకులను పూజించడం వల్ల పర్యావరణాన్ని పరిరక్షించడంతో పాటు సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలి ప్రతినిధులు గడియారం శ్రీహరి, గుండేటి యోగేశ్వర్, భూముల రామ్మోహన్, సైండ్ల మొండయ్య, పొన్న మల్లయ్య, శ్రీపతి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# జనరల్ మేనేజర్ (కోఆర్డినేషన్) ఎస్డిఎం సుభాని ప్రభావవంతంగా సింగరేణి సంస్థకు సేవలు అందించారు

## ఎస్టిపిపి ఈడి .సి.హెచ్ చిరంజీవి

**జనరల్ మేనేజర్ (కోఆర్డినేషన్) ఎస్డిఎం సుభాని దంపతులకు ఆత్మీయ పదవి విరమణ ఘన సన్మానం**

మంచిర్యాల, 26, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):
పదవీ విరమణ పొందుతున్న జనరల్ మేనేజర్ (కోఆర్డినేషన్) ఎస్డిఎం సుభాని ప్రభావవంతంగా సింగరేణి సంస్థకు సేవలు అందించారని ఆయన కృషి ఫలితంగా ప్రతిష్టాత్మక డాక్టర్ సి వి నరసింహారెడ్డి పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా జాతీయస్థాయి ఉత్తమ పిఆర్ మేనేజర్-2025 పురస్కారం పొందడం జరిగిందని ఎస్ టిపి ఈడి సి. హెచ్ చిరంజీవి అన్నారు. ఈ నెలాఖరున పదవి విరమణ పొందుతున్న సింగరేణి సంస్థ సింగరేణి భవన్ జనరల్ మేనేజర్ ( కోఆర్డినేషన్ ) దంపతులకు మంగళవారం ఎస్టిపిపి లో ఆత్మీయ పదవి విరమణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సింగరేణి సంస్థలో 42 సంవత్సరాల పైగా వివిధ ఏరియాలలో వివిధ హోదాలలో విధులు నిర్వర్తించి విశిష్టమైన సేవలు అందించిన జిఎం (కోఆర్డినేషన్) ఎస్ డి ఎం సుభాని దంపతులను ఘనంగా సన్మానించారు. వారిని ఎస్టిపిపి అధికారులు, సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించి మెమొంటో, అలాగే మొక్కను బహూక రించారు. అలాగే ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ సభ్యులు పంతుల, వెంకటయ్య ,పులి సురేష్, ఇతర అసోసియేషన్ సభ్యులు కూడా వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్టీపిపి ఈడి సిహెచ్ చిరంజీవి మాట్లాడుతూ, ) ఎస్డిఎం సుభాని సింగరేణి సంస్థలో అండర్ గ్రౌండ్, ఓపెన్ కాస్ట్ మైన్స్ లలో పలు విభాగాల్లో ఓవర్ మెన్, అండర్ మేనేజర్, కాలరీ మేనేజర్, డిప్యూటీ జనరల్ మేనేజర్, ఏజెంట్, హెచ్ఆర్డి,ఆర్జి 2, ఎస్ఆర్పి ఏరియాలో ఎస్టేట్స్, ఆర్ అండ్ డి, చివరగా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్డ్ మూమెంట్) జిఎం (కోఆర్డినేషన్) వంటి ముఖ్యమైన హోదాల్లో పని చేశారని సంస్థకు ఎన్నో రకాల సేవలు అందించారని అన్నారు. ఎస్టిపిపి జిఎం కే శ్రీనివాసులు మాట్లాడుతూ, సుభాని పీకే ఓసి 2 లో సేఫ్టీ ఆఫీసర్ గా ఆల్ రోడ్స్ బెంచ్ లను సాంకేతికంగా సురక్షితంగా డిజైన్ చేయడంతో సేఫ్టీ వీక్ అవార్డ్స్ లో మొదటి బహుమతి సాధించారని, మైన్ మేనేజర్ గా మైన్ లో సంవత్సరాలుగా ఉత్పత్తి లక్ష్యాలను సాధించారని అన్నారు . అలాగే చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ హోదాలో సంస్థ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేస్తూ కార్మికులను చైతన్యపరచడంలో, సమాజం లో, మంచి గుర్తింపు తీసుకురావడంలో ముఖ్యంగా కమ్యూనికేషన్ మాధ్యమాలైన కరపత్రాలు, పోస్టర్లు, సోషల్ మీడియా, హ్యాంగింగ్స్ వారం వారం సింగరేణి స్రవంతి, వంటి అనేక కార్యక్రమాలను సమర్ధవంతంగా నిర్వహిస్తూ కమ్యూనికేషన్ ను విజయ వంతంగా నిర్వహించడంలో తనదైన పాత్రను పోషించారని కొనియాడారు. ఆయన సింగరేణి చేసిన సేవలు మరువలేమని, ఆయన శేష జీవితం ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీమతి సుమితా శ్రీనివాస్ దంపతులు, జిఎం పిసిఎస్ ఎం నరసింహారావు, సిఎంఓఎ ఐ బ్రాంచ్ ప్రెజెంట్ సముద్రా ల శ్రీనివాస్, ఏజీఎం (ఫైనాన్స్) మురళీధర్, ఏజీఎం (ఈఎం) మదన్ న్మోహన్, ఏజీఎం (సోలార్) శ్రీనివాస్, డీజిఎం (పర్సనల్) డి కిరణ్ బాబు సింగరేణి ఎస్టి అసోసియేషన్ ప్రెసిడెంట్ పంతుల, ఎస్టిపిపి ఎస్ సి లైజన్ ఆఫీసర్ వెంకటయ్య, డీజిఎం (వాటర్ సిస్టం) జనగామ శ్రీనివాస్, సేఫ్టీ పులి సురేష్, ఇతర సింగరేణి అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

